<u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.25-11-2016 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,<br>విజయవాడ, తేది: 17-11-2016.

సెక్రటరీ i/c.,<br>విజయవాడ నగరపాలక సంస్థ.

<u>ఎ జెం డా</u>

1/350- ది.23-09-2016న శుక్రవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/351- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/352 - ధరఖాస్తుదారులు శ్రీమతి పోలిశెట్టి కోకిలాంబ, భర్త: నాగ మల్లేశ్వరరావు మరియు శ్రీ పోలిశెట్టి నాగ మల్లేశ్వర రావు, తండ్రి: రఘుపతి తమ ధరఖాస్తులో భవానీపురంలోని ఆర్.ఎస్.నెం.43/3 సమీప డోర్ నెం.76-1/1, ప్లాటు నెం.1, ఫేజ్-2, హౌసింగ్ బోర్డులోని మొత్తం797.93 చ.మీ.ల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగమార్పిడి చేయవలసినదిగా కోరివున్నారు.

అందుపై సదరు యజమానులు శ్రీమతి పోలిశెట్టి కోకిలాంబ, భర్త: నాగ మల్లేశ్వరరావు మరియు శ్రీ పోలిశెట్టి నాగ మల్లేశ్వర రావు, తండ్రి: రఘుపతి వారికి సర్వే నెం.49/3 నందు 797.93 చ.మీ స్థలము కలదనియు, సదరు భూమి విజయవాడ జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారము నివాస వినియోగ జోన్‌గా సదరు స్థలము ఎ.పి.హెచ్.బి. లే-అవుట్ ఎల్.పి.నెం.25/2006 ప్రకారము ఎ.పి.హౌసింగ్ బోర్డు వారి స్థలముగా నమోదు చేసి యున్నారనియు, సదరు భూమి షరీఫ్ మరియు రషీద్ హుస్సేన్, తండ్రి: అసదుల్లా హుస్సేన్ వారికి డాక్యుమెంటు నెం.1843/1997 ద్వారా ఎ.పి.హౌసింగ్ బోర్డు వారి ద్వారా కొనుగోలు చేసియున్నారనియు, వారి నుండి సదరు అర్జీదారులకు డాక్యుమెంటు నెం.4143/2002, ది.31-5-2002 ద్వారా రిజిష్టర్ అయివున్నదనియు తెలియజేయడమైనది. సదరు భూమిని హౌసింగ్ బోర్డు వారి నుండి పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) వినియోగము కొరకు కొనియున్నందున భూ వినియోగ మార్పిడి కొరకు అర్జీదారులు అర్జీని దాఖలు చేసుకొనియున్నారని తెలియజేయడమైనది.

సదరు అంశముపై తెలియజేయునది సదరు స్థలము ఎ.పి.హెచ్.బి. లే-అవుట్ ఎల్.పి.నెం.25/2006 ప్రకారము ఎ.పి.హౌసింగ్ బోర్డు వారు అర్జీదారులు దాఖలు చేసిన స్థలమును కేవలము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) వినియోగము కొరకు వినియోగించుకొను నిమిత్తము కేటాయించుట జరిగినది.

కావున అర్జీదారులు కోరిన అంశమును పరిశీలనార్ధము మరియు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-103908/2016)

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.242, తేది: 23-09-2016 నందు వాయిదా వేయడమైనది)*

4/353- యం.పి. యు.పి.స్కూలు, తోటమూల పెడన మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేయుచున్న శ్రీమతి పి.నాగలక్ష్మి వారి అత్తగారి అనారోగ్య కారణము వలన ఆమెను చూడవలసిన బాధ్యత ఉన్నందువలన శ్రీమతి పి.నాగలక్ష్మి ఎస్.జి.టి. గారి సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.కె2-103061/2016)

5/354- దరఖాస్తుదారులు శ్రీమతి కె.గిరిజ, భర్త: శ్రీ కె.నాగేశ్వర రావు, M/s. సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ తమ ధరఖాస్తులో పటమటలోని ఆర్.ఎస్.నెం.35/2(పార్టు) డోర్ నెం.61-2-402, రామలింగేశ్వరనగర్, పటమటలోని మొత్తం 6069.36 చ.మీ.ల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు స్థలము మొత్తం 6069.36 చ.మీ.లు, ఆర్.ఎస్.నెం.35/2(పార్టు) డోర్ నెం.61-2-402, రామలింగేశ్వరనగర్, పటమటలో వున్నది. సదరు స్థలము ఉత్తరం వైపు బి.టి.రోడ్డు మరియు పడమర వైపు సిమెంటు రోడ్డు వున్నవి. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రయివేటు స్థలం 6069.36 చ.మీ. ఆర్.ఎస్. నెం.35/2(పార్టు) డోర్ నెం.61-2-402, రామలింగేశ్వరనగర్ పటమటలో వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయివున్నట్లు తెలిపివున్నారు.

జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ఉపయోగంగా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలము ఉత్తరం వైపు బి.టి.రోడ్డు మరియు పడమర వైపు సిమెంటు రోడ్డు వున్నవి. సదరు రోడ్డు స్థలమునకు దారి కలిగివున్నది. సదరు ఏరియా నివాస భవనాల నిర్మాణంలో అభివృద్ధి చెందివున్నది. గతంలో పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ యోగ్యముగా ఉపయోగించబడివున్నది. సదరు స్థలము నివాసయోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ది.23-4-16 గల ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.95 యం.ఏ & యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడిచేయు అధికారము, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎ.పి.సి.ఆర్.డి.ఏ వారికి బదలాయించియున్నారు.

ఇందుపై పటమట ఆర్.ఎస్.నెం.35/2(పార్టు)లోని మొత్తం 6069.36 చ.మీ.ల స్థలము ధరఖాస్తుదారులు కోరిన విధంగా పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ఉపయోగం నుండి నివాస వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-117653/2016)

6/355- శ్రీ యం. ఆత్మవీరేశ్వరరావు, సుబ్రమణ్యేశ్వర టుబాకో ప్రైవేట్ లిమిటెడ్ వారు తమ లేఖలో R.S.No.92/1A భవానీపురం ప్రాంతములోని తమ ఎ.3.50 సెంట్ల స్థలమును ఇండస్ట్రియల్ నుండి సెంట్రల్ కమర్షియల్‌గా మార్చవలసినదిగా కోరియున్నారు.

అందుపై తేది: 18-8-2015 నందు వారి లేఖను, ప్లాన్లను, FMB స్కెచ్, సైట్ ప్లాను, డాక్యుమెంట్సు, మాస్టర్ ప్లానులను జతపరచుచూ తదుపరి చర్యల నిమిత్తము కమీషనరు, A.P. C.R.D.A. వార్కి లేఖ వ్రాయడమైనది. అందుపై సదరు స్థలము

మంజూరైన ZDP ప్రకారము ఇండస్ట్రియల్ వాడకపు జోన్‌గా నమోదయి ఉన్నదనియూ, సదరు స్థలము సెంట్రల్ కమర్షియల్ వాడకముగా మార్చుటకు అనుకూలముగా ఉన్నది.

అందుపై కమీషనరు, A.P. C.R.D.A. వారు తమ లేఖ నెం.CLU / ZAD / 721 / 2015, తేది 28-6-2016 గల లేఖలో ఈ దిగువ నమోదు చేసిన వాటిని పూర్తి చేసి పంపిన తదుపరి మాత్రమే తదుపరి చర్య తీసుకొనబడునని తెలియజేసియున్నారు.

1. నిర్ణీత ఫారం-2 నందు టెక్నికల్ రిపోర్టు
2. కౌన్సిల్ రిజల్యూషన్
3. ట్రాఫిక్ పోలీసు డిపార్టుమెంటు వారి నుండి అసెస్మెంటు రిపోర్టు
4. గెజిట్ నెం.138, తేది 31-3-2016 ప్రకారము డెవలప్‌మెంటు ఇంపేక్ట్ అసెస్మెంటు రిపోర్టు

కావున R.S.No.92/1A, భవానీపురం ప్రాంతం నందలి సుబ్రమణ్యేశ్వర టుబాకో ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎ.3.50 సెంట్ల స్థలమును ఇండస్ట్రియల్ నుండి సెంట్రల్ కమర్షియల్‌గా మార్చు విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిలు వారి ముందుంచడమైనది.

(ఆర్‌సి.జి1-141472/16)

7/356 - హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 98వ సెక్షను ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము నెం.6/250, తేది: 3-11-2015 ద్వారా ఈ క్రింది పేర్కొన్న 11 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయటమైనది.

1) ఆర్ధిక, ఆడిట్ ప్రత్యేక కమిటి
2) సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటి
3) మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటి
4) విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటి
5) పారిశుద్ధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటి
6) క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటి
7) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి
8) రోడ్లు, డ్రైయిన్లు, వంతెనలు, ఫ్లై ఓవర్లు, భవనాల ప్రత్యేక కమిటి
9) లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటి
10) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి
11) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటి

HMC చట్టములో నిర్దేశించిన 98వ సెక్షనులోని సబ్-సెక్షను (4) ప్రకారము పై ప్రత్యేక కమిటీలను అందులోని సభ్యులను ది.16-11-2015న ఒకరిని ఛైర్మన్‌గాను మరియొకరిని డిప్యూటీ ఛైర్మన్‌గాను ఎన్నుకొనుట జరిగినది. దరిమిలా అప్పటి నుండి ప్రత్యేక కమిటీలు కొనసాగుచున్నవి. ప్రత్యేక కమిటీల యొక్క కాల పరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే నిర్దేశించబడినది. కనుక, క్రొత్తగా మరలా స్పెషల్ కమిటీలు ఏర్పాటు చేయవలసి యున్నది. ప్రస్తుత 11 ప్రత్యేక కమిటీల కాల పరిమితి ది.15-11-2016తో ముగియుచున్నది. కావున పైన తెల్పిన ప్రత్యేక కమిటీలను ది.16-11-2016 నుండి పునరుద్ధరించు విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుతూ వచ్చిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

(ఆర్‌సి.ఎమ్1-152735/2015)

8/357 - విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ నందు సర్కిల్-I, II మరియు III పరిధిలో గల గ్రీన్ బెల్ట్, సెంట్రల్ డివైడర్లు మరియు ఇతర గ్రీనరీలకు వాటరింగ్ చేయుటకుగాను 5 వాటర్ ట్యాంకులు అవసరము. టెండర్ ద్వారా వాటర్ ట్యాంకర్లను సప్లై చేయు కాంట్రాక్ట్ శ్రీ సిహెచ్.రాంబాబు గారికి రూ.33,12,000/-లు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సరమునకు లీజు కేటాయించబడినది. ప్రస్తుత లీజు కాలము ది.6-11-2016తో ముగియుచున్నది. పుష్కరముల సందర్భంగా నగర పరిధిలో నూతనముగా సెంట్రల్ డివైడర్లు, కెనాల్ ఫ్రంట్ పార్కులు, గ్రీన్ బెల్టులు మరియు స్క్రాప్ పార్క్ మొదలగునవి అభివృద్ధి చేయుట జరిగినది. కావున ప్రస్తుతం ఉన్న 5 ట్యాంకర్లకు అదనముగా 3 సర్కిల్స్‌కు మరియొక 3 ట్యాంకర్లు అవసరమగును. కావున మరియొక సంవత్సరమునకు అనగా 8 వాటర్ ట్యాంకర్లు 4000 లీటర్లు కెపాసిటీతో సప్లై చేయుటకు టెండర్లు పిలుచుటకుగాను 2015-16 S.S. రేట్ల ప్రకారం ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయడమైనది.

| *Rate Per Trip* | *8 Trips per day per tanker* | *Amount for 8 Tankers per day* | *Amount for 8 Tankers per Month* | *Amount for 8 tankers per year* |
|---|---|---|---|---|
| Rs.234.75 | Rs.1,878/- | Rs.15,024/- | Rs.4,50,720/- | Rs.54,08,640/- |

కావున, నగర పరిధిలో గ్రీనరీని సంరక్షించుటకుగాను 8 వాటర్ ట్యాంకర్లతో రోజునకు ఒక్కొక్క ట్యాంకరు ద్వారా 8 ట్రిప్స్ నీటి సరఫరా చేయుటకుగాను ఒక సంవత్సర కాలమునకు రూ.54,08,640/-లు చెల్లించు పద్ధతిపై టెండర్లు పిలుచుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన ఆమోదం కొరకు సమర్పించడమైనది.
(Rc.H1-152277/16)

9/358 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 17 అర్బన్ హెల్త్ సెంటర్లు N.G.Oల ద్వారా నడుపబడుచున్నవి. ప్రతినెలా అర్బన్ హెల్త్ సెంటర్లలో పని చేయుచున్న మెడికల్ ఆఫీసర్లు 17గురు, ఎ.ఎన్.ఎమ్.లు 34గురు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు 17గురు మరియు సపోర్టింగ్ స్టాఫ్ 34 గురులకు N.G.Os ద్వారా, విజయవాడ నగరపాలక సంస్థ గౌరవ భృతి సంవత్సరమునకు రూ.5,53,500/- లు చెల్లించుచున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం G.O.Ms.No.43 HW&FW Department, తేది: 28-4-2016 ప్రకారం నగరంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లను e-UPHC లుగా అప్ గ్రేడ్ చేయుచూ సదరు అర్బన్ హెల్త్ సెంటర్లను కమీషర్ ఆఫ్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధీనములో తీసుకొనవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

కమీషనర్ ఆఫ్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వులు నెం.08/SPMU/NUHM/2014, dt.9-5-2016 ననుసరించి అర్బన్ హెల్త్ సెంటర్లను e-UPHC లుగా అప్‌గ్రేడ్‌చేసి స్పెషలిస్టు సర్వీసులన్నింటినీ ఒక హబ్‌గా ఏర్పాటుచేసి ఉచిత డయాగ్నస్టిక్స్ మరియు ఉచిత మందులు ఇచ్చుటయే గాక ప్రతి బెనిఫిషియర్‌కి సంబంధించిన ఎలక్ట్రానిక్ మెడికల్ రిపోర్టును తయారు చేయబడునని తెలుపుతూ, ఎన్.జి.ఓ లు నడుపుతున్న UHC ల పరిపాలనాధికారాలను DM&HO లకు అప్పగించవలెనని జిల్లా కలెక్టరు గారిని కోరినారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజరు NHM వారిని మొత్తము ప్రక్రియను పరిశీలించవలసినదిగా ఆదేశించినారు.

DM & HO వారు, అప్‌గ్రేడ్ చేసిన e-UPHC లను సక్రమముగా కొనసాగించుటకు ఈ క్రింది తెలిపిన Transition Guidelines జారీ చేసినారు.

1) నోటీసులో పేర్కొన్న సమయము అయిన తరువాత అందరు ఎన్.జి.ఓ లకు UHCలు వదులుకొనవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయుట.
2) ఎన్.జి.ఓ. లకు బకాయిలు లేకుండా రెమ్యూనరేషన్ చెల్లించుటకు.
3) ఎన్.జి.ఓ. ల ఆధీనములో గల అర్బన్ హెల్త్ సెంటర్లను పరిపాలనా అధికారములను DM&HO ఆధీనములోనికి తీసుకొనుట.
4) ఎన్.జి.ఓ. ల ఆధీనములో గల అర్బన్ హెల్త్ సెంటర్లను పరిపాలనా అధికారములను DM&HO ఆధీనములో తీసుకొనుటకుగాను Dy.DM & HOలను నామినేట్ చేయుట.
5) UHCలకు అన్ని కార్యక్రమములు నిర్వహించుటకు Dy.DM&HO లు అధికారులుగా ఉండుట.
6) గవర్నమెంటు బిల్డింగులో వున్న UHCలను స్వాధీనపరచుకొనుటకు మరియు ప్రైవేటు బిల్డింగు అయినచో బిల్డింగ్ ఓనరుతో DM&HO గారు అగ్రిమెంటు అగుట.
7) ప్రస్తుతం UHCలలో పని చేయుచున్న సిబ్బంది యావన్మందికి డిస్ట్రిక్ హెల్త్ సొసైటీల ద్వారా పేమెంటు చేయుట.
8) UPHCలలో ఉన్నటువంటి సామాగ్రి, మందులు, ఫర్నిచరు మరియు యితర ఆస్తులు స్వాధీనపరచుకొని యిన్‌వెంటరీ రిజిష్టరులో నమోదు చేయుట.

కలెక్టరు, కృష్ణా జిల్లా వారు విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో వున్న UPHCలను నిర్వహించి ఎన్.జి.ఓ.లు అందరికీ Rc.No.1366/UHCs/ NUHM/2016-17, Dt.12-05-2016 గల టర్మినేషన్ నోటీసులను జారీచేసి 15 రోజులలో UPHC లను ఖాళీచేసి ఆయా UPHC లలో ఉన్నటువంటి సామాగ్రి, ఫర్నిచరు స్టాకును మరియు యితర ఆస్తులను DM&HO గారికి స్వాధీనపరచవలసినదిగా తెలియపరచినారు.

సదరు ఉత్తర్వుల ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో ఉన్న ఈ క్రింద పేర్కొన్న 17 అర్బన్ హెల్త్ సెంటర్లను DM&HO గారి ఉత్తర్వుల మేరకు సంబంధిత Dy.DM&HO లకు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన సీనియర్ మెడికల్ ఆఫీసరు ద్వారా అప్పగించుట జరిగినది.

| *Sl.No.* | *Center No.* | *Name of the UHC* |
|---|---|---|
| 1 | 1 | Karakatta South Community Hall, Abburi Sriramulu Community Hall, Near Punnami Hotel. |
| 2 | 3 | Lambadipet, K.L.Rao Park Road, K.L.Rao Nagar. |
| 3 | 4 | Kothapet, Near Subrahmanyeswara Temple, Hill area. |
| 4 | 5 | Wynchipet, Near Nizam gate center. |
| 5 | 6 | Vambay colony, Near Municipal UP School. |
| 6 | 7 | Kedareswarapet, Near House Road, Community Hall. |
| 7 | 8 | Singhnagar Bhagathsingh Park, Community Hall, Krishna Hotel Road ending. |

| Sl. No. | Center No. | Name of the UHC |
|---|---|---|
| 8 | 9 | Kandrika Community hall. |
| 9 | 10 | Madhuranagar, Near Municipal Complex. |
| 10 | 11 | Giripuram, Near Rao Circle Community hall. |
| 11 | 12 | Durgapuram, Pottisriramulu Park. |
| 12 | 13 | Gunadala Harizanawada, Community hall. |
| 13 | 14 | Labbipet, Near Kandhari. |
| 14 | 15 | Darsipet Municipal Elementary School Campus. |
| 15 | 16 | Ranigarithota Community hall. |
| 16 | 17 | Krishnalanka Municipal Maternity home. |
| 17 | 20 | Prakashnagar Community hall. |

కావున, పైన పేర్కొన్న 17 అర్బన్ హెల్త్ సెంటర్లను (UHCs) DM&HO గారికి స్వాధీనపరిచినందున సదరు G.O.Ms.No.43 HM & FW Department, Dt.28-4-2016 ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.F1-142674/2016)

**శ్రీమతి పాల ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

10/359 - 14 దళిత క్రైస్తవ పేటలకు సంబంధించి క్రీస్తురాజపురంలో గల క్రైస్తవ స్మశానవాటిక సమాధుల స్థలం పూర్తిగా నిండి పోవుటచే ప్రత్యామ్నాయంగా రామలింగేశ్వరనగర్ రుద్రభూమి ప్రక్కన క్రైస్తవ స్మశానవాటికకు కమీషనరు గారు, మేయరు గారు స్థలం కేటాయించటం జరిగినది. అక్కడ చుట్టూ ప్రహరీ గోడ, గేటు, భూమి చదును, బోరింగు పంపు తదితర సౌకర్యములు కల్పించవలసియున్నవి. కావున 14 దళిత పేటల క్రైస్తవ మనోభావాలను గౌరవిస్తూ మానవతా ధృక్పధంతో మేయరుగారు, కార్పొరేటర్లు ఈ విషయంపై స్పందించి సదరు స్మశానవాటిక స్థలాన్ని చదునుచేసి బోరింగు పంపు, షెడ్డు, ప్రహరీగోడ నిర్మించవలసినదిగా కౌన్సిల్‌వారు ఆమోదించి అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.333, తేది: 23-09-2016 నందు వాయిదా వేయడమైనది)*

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

11/360 - ఏలూరు రోడ్డు నుండి కొత్తవంతెనకు వెళ్ళు బైపాస్ రోడ్డునకు అనుకూలముగా ఉన్న అడ్డ రోడ్డు కొల్లిపర వారి వీధి నుండి మల్లెల శ్రీరామమూర్తి వీధి వరకు ఉన్నటువంటి బైపాస్ రోడ్డునకు యు.జి.డి కనెక్షన్ ఏర్పాటు చేయవలెను. లేనిచో ఆ ప్రాంతమందు వాడిన నీరు బైపాస్ రోడ్డు మీదకు వచ్చి నిల్వ ఉండి దోమలకు ఆవాసము అగుచున్నది. కావున యు.జి.డి కనెక్షన్ త్వరగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ. ఎమ్.డి.నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

12/361 - విజయవాడ నగరపాలక సంస్థలోని అభివృద్ధి చెందిన ప్రదేశాలలో సాధారణ గృహ నిర్మాణము చేపట్టే మధ్య తరగతి కుటుంబీకులకు 150 గజములలోపు వారికి విధించే 14% లే-అవుట్ ఛార్జీలు కట్టి నిర్మించడం ఆర్థిక భారంగా మారుతున్నది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం వారి దృష్టికి తీసుకుని వెళ్ళి లే-అవుట్ ఛార్జీలు తగ్గే విధముగా తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి నాగోతి నాగమణి, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

13/362 - 31వ డివిజనులో కె.ఎల్.రావు నగర్ ప్రాంత వాసులకు కల్యాణమండపం లేక పెళ్ళిళ్ళకు మరియు ఫంక్షన్లు చేసుకోవడానికి ప్రజలు చాలా యిబ్బందులు పడుచున్నారు. కావున తమరు పై విషయములను పరిశీలించి 'ఓం శక్తి' గుడి దగ్గర కె.ఎల్.రావు నగర్ అవుట్ ఫాల్ డ్రైను ప్రక్కన కార్పోరేషన్‌కు సంబంధించిన ఖాళీ స్థలము వున్నది. ఆ స్థలములో కల్యాణమండపం నిర్మాణము చేపట్టవలసినదిగా కోరుచున్నాను. సదరు ఖాళీ స్థలములో బౌండరీలు ఏర్పరచి స్థలమును అన్యాక్రాంతము కాకుండా చూడవలసినదిగా కోరుచూ కల్యాణమండపం నిర్మాణము త్వరగా చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పిరియా జగదాంబ, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

14/363 - 55వ డివిజనులో విస్తీర్ణం చేయవలసిన రోడ్డులు కృష్ణా హోటల్ సెంటర్ నుంచి మక్కా మసీదు వైపుగా నూజివీడు రోడ్డులో కలసిన రోడ్డు వరకు గత 30 సం.ల నుంచి ఆ రోడ్డు చిన్నదిగా ఉండటం వలన స్కూల్ బస్సులు, ఆర్టీసి బస్సులు, ఆటో రిక్షాలు, మోటర్ సైకిల్స్ తిరుగుటకు ప్రజలకు బాగా యిబ్బందికరంగా ఉంది. కావున ఆ రోడ్డు విస్తీర్ణం చేయవలసినదిగా కోరుతున్నాము. అలాగే విస్తీర్ణం చేయవలసిన రోడ్లు అమెరికన్ హాస్పటల్ నుండి ఎక్సెల్ ఫ్యాక్టరీ రోడ్డు వరకు, అలాగే ఎక్సెల్ ఫ్యాక్టరీ రోడ్డు నుండి శాంతినగర్ ఎన్.టి.ఆర్. విగ్రహం వరకు అలాగే టి.డి.పి సెంట్రల్ ఆఫీసు నుండి వివేకానంద స్కూలు దగ్గర కరంటు ఆఫీసు వరకు ఈ రోడ్డులో స్కూలు పిల్లలు, ఉద్యోగరీత్యా వెళ్ళే వారికి ఈ రోడ్లు బాగా యిబ్బందికరంగా వున్నవి. కావున ఈ రోడ్లను వెడల్పు చేయవలసినదిగా కోరుచున్నాము. పైన తెలుపబడిన ఈ రోడ్లన్నీ 80 అడుగుల రోడ్లు. వాటిల్లో 25 అడుగుల తారు రోడ్లు ఉండటం వలన ప్రజలకు యిబ్బందిగా ఉంటుంది. వాటిని యిరువైపులా విస్తీర్ణం పెంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

15/364 - పుష్కరాల సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టిన వివిధ పనులకు అయిన ఖర్చుకు కౌన్సిల్‌లో సవివరంగా చర్చ జరిపించవలసినదిగా కోరుచూ ఏమైనా అవకతవకలు జరిగిన యెడల ఆ పనులపై విచారణ జరిపించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

16/365 - 42వ డివిజనులోని అలంకార్ సెంటర్ నందు గల పాత వంతెన పూర్తిగా పాడైపోయినది. దీని స్థానంలో ఉడా ఆఫీసు ముందు నుండి రైవస్ కాలవపై హోటల్ ఐలాపురం ప్రక్కన ఒక వంతెన నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

17/366 - 42వ డివిజనులోని ఏలూరు లాకుల దగ్గర నుండి గవర్నమెంటు హాస్పటల్ వరకు కాలువ గట్టుపై నివసించుచున్న వారిని ప్రత్యామ్నాయం చూపించి తరలించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఎమ్‌డి.నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

18/367 - 10వ డివిజను విజయవాడ నగరపాలక సంస్థ నందు గల ఫారూఖ్‌నగర్ ఉర్దూ స్కూల్ నందు ప్రస్తుతం 5వ తరగతి వరకు మాత్రమే పాఠ్యాంశములు బోధించుచున్నారు. ఈ పరిసర ప్రాంతములలో హై స్కూల్ లేనందున 6వ తరగతి నుండి అరండల్‌పేట, వించిపేట వెళ్ళవలసి వస్తున్నది. కనుక ఫారూఖ్‌నగర్ ఉర్దూ స్కూలును హైస్కూలుగా చేయుటకు ప్రతిపాదించటమైనది. దీనితో చుట్టు ప్రక్కలనున్న ప్రైమరీ స్కూలు విద్యార్థుల సంఖ్య తెలియపరచడమైనది.

**శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

19/368 - నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగము నందు ప్రతి రెండు డివిజన్లకు ఒక బిల్డింగ్ ఇన్‌స్పెక్టరును నియమించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించి ఆమోదించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ జి.వి.నరసింహారావు, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

20/369 - 23వ డివిజన్ కృష్ణలంకలో ఉన్న అంబేద్కర్ పార్కులో కర్మల భవన్ నిర్మించుటకు నగరపాలక సంస్థ వారు 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినది. కర్మల భవన్ నిర్మించుటకు ఆ మొత్తము చాలదని కృష్ణలంక వాసవి సేవా సంఘ అధ్యక్షులైన నేరెళ్ళ నాగ సుబ్బారావు గారు 5 లక్షల రూపాయలు కంట్రిబ్యూషన్‌గా యిచ్చినారు. కావున కర్మల భవన్‌కు విజయవాడ నగరపాలక సంస్థ పేరుతోపాటుగా నేరెళ్ళ నాగ సుబ్బారావు గారి సతీమణి నేరెళ్ళ తులసమ్మ గారి జ్ఞాపకార్థం నిర్మించినట్టుగా ఆ కర్మల భవన్‌కు నామకరణం చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

21/370 - లక్ష మంది నివాసము ఉంటున్న కృష్ణలంక ప్రాంతములో ఇప్పటి వరకు ఎటువంటి కాలేజీలు లేవు. ఇప్పుడు రెండు కోట్ల ముప్పై లక్షల రూపాయలతో గౌరవనీయులు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ గద్దే రామ్మోహనరావు గారి సహకారంతో (కృషి) 23వ డివిజనులో కాలేజి భవనములను APSRM School ప్రాంగణంలో నిర్మించడం జరిగినది. ఆ కాలేజీ భవనమునకు డా.నందమూరి తారక రామారావు గారి పేరును నామకరణం చేయుటకు ప్రతిపాదించడమైనది.

22/371 - కృష్ణలంక జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 22వ డివిజను నెహ్రూనగర్ డొంక రోడ్డు (వారధి) నుండి 23, 24వ డివిజన్ల స్వర్గపురి రోడ్డు వరకు జాతీయ రహదారి 4 లైనులుగా విస్తరించబడినది. దానిలో భాగంగా కృష్ణలంక ఫీడర్ రోడ్డులో రిటైనింగ్ వాల్ కట్టుట వలన రోడ్డు పూర్తిగా పాడైపోయినది. ఈ రోడ్డు మొత్తం 2.5 కి.మీ. ఉన్నది. ఈ రోడ్డు మొత్తం గతుకులమయం అవుట వలన గత మార్చి నెల నుండి ఇప్పటి వరకు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఫీడర్ రోడ్డు మొత్తం రిటైనింగ్ వాల్ ఉండుట వలన ఫీడర్ రోడ్డు నుండి జాతీయ రహదారికి వెళ్ళుటకు 3 మార్గాలు మాత్రమే వున్నవి. ప్రజల యొక్క ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్డు మార్గమును త్వరితగతిన తారు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:**

23/372- విజయవాడ నగరపాలక సంస్థ ప్రకాష్‌నగర్, శాంతినగర్, బర్మాకాలనీ, పటేల్ నగర్, రాధానగర్, ఎల్.బి.యస్. నగర్, ఉడా కాలనీ, నందమూరి నగర్, ఎన్.యస్.సి. బోస్ నగర్ తదితర 11 ప్రాంతాల 5 శానిటరీ డివిజన్‌ల నుండి సుమారు లక్షన్నర జనాభా నివాసిత ప్రాంతముల నుండి వచ్చు మురుగు నీరు నూజివీడు క్రాస్ కుందావారి కండ్రిక కాలనీ నుండి పాయకాపురం బైపాస్ రోడ్డు వెంబడి సుమారు 3 కిలోమీటర్లు ప్రయాణించి 33 తూముల వద్ద బుడమేరులో కలియుచున్నది. ఇంతటి ముఖ్యమైన అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణరీత్యా బాగా ఉన్నప్పటికీ రోజువారీ మెయింటనెన్స్ లేకపోవడంతో గుర్రపు డెక్క, చైనీ గడ్డితో పూడుకుపోయి కండ్రిక ప్రాంతమునకు నీరు వెనక్కు వచ్చుచున్నది. కాబట్టి ఈ ప్రాంతమునకు 5 శానిటరీ డివిజన్‌ల నుంచి 5 గురు శానిటేషన్ వర్కర్స్‌తో రోజు ఉదయం, సాయంత్రం పనిచేయించవలసినదిగా ప్రతిపాదన.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,

నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

### శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

24/373- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాలలు, హాటల్స్, రీడింగ్ రూమ్‌లు తదితర ప్రాంతాలలో దీర్ఘకాలము నుండి పనిచేయుచున్న ఫుల్ టైం మరియు పార్టు టైం కంటింజెన్సీ కార్మికుల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.193, తేది: 07-10-2016 ప్రకారము సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది. (జి.ఓ. కాపీని జతపర్చడమైనది)

25/374- విజయవాడ నగరం రాజధానికి అతి చేరువలో వుండి సచివాలయ ఉద్యోగులు, అధికారులు నగరములో నివసించటం జరుగుచున్నది. రాష్ట్ర మంత్రివర్గం, వివిధ ప్రభుత్వ పరిపాలన పర్యవేక్షణాధికారులు నగరంలో పరిశోధనలు చేపట్టడం జరుగుచున్నది. నగరంలో ముఖ్యంగా పారిశుద్ధ్యం, డ్రైనేజీ, మలేరియా, సిల్ట్ తొలగింపు కార్మికుల సంఖ్య నగర విస్తీర్ణమునకు అనుగుణంగా లేకపోవడం, పనిచేస్తున్న ఉద్యోగులు రిటైర్ అయినప్పటికీ వారి స్థానములో సరిపడా కార్మికుల సంఖ్య పెంచక పోవడం వలన పనిచేస్తున్న కార్మికులపై అదనపు పని భారం పడుచూ తీవ్ర మానసిక వత్తిడికి గురిఅగుచున్నారు.

కావున, నగరములో పనిచేస్తున్న పారిశుద్ధ్యం, డ్రైనేజీ, మలేరియా, సిల్ట్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, డ్వాక్వా, సి.యం.ఇవై. కార్మికులను అదనంగా నగరములో పెరిగిన జనాభా, విస్తీర్ణం, రాజధాని ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల రీత్యా నూతనంగా అధనంగా నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

### శ్రీమతి అవుతు శ్రీ శైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

26/375- 59వ డివిజన్ పాతపాడులోని చిన్న చిన్న రోడ్లను సి.సి. రోడ్లుగా నిర్మించాల్సినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/376- 59వ డివిజన్ కండ్రిక నుండి పాతపాడు వెళ్ళే రోడ్డుకు డ్రైన్ నిర్మించి, పాడైపోయిన డ్రైన్స్‌ని పున:నిర్మించి కల్వర్టులను ఎత్తు పెంచాల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

### శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

28/377- విజయవాడ నగర పరిధిలో వున్న 22 అర్బన్ సెంటర్ల ద్వారా నగర ప్రజలకి వైద్య సేవలు అందించుచున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అపోలో లాంటి కార్పోరేట్ సంస్థల ద్వారా వైద్య సేవలు అందించుటకు నగరములోని అర్బన్ హెల్త్ సెంటర్లను అప్పగించడం మంచి విధానం కాదు. రాజ్యాంగ మౌళిక సూత్రాల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకి విద్యా, వైద్యం అందించాల్సి వున్నది. కావున, నగరములోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్వహణ, ఉద్యోగ, వైద్య సిబ్బంది అందరినీ కూడా డి.యం.హెచ్.ఓ., ద్వారా కొనసాగునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

### శ్రీ గోగుల వెంకట రమణా రావు, 53వ వార్డు మెంబర్ మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:-

29/378- 53వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో 19B, 28, 29 బ్లాకులలో గత 35 సం.ములుగా 28 కుటుంబాల వారు నివశిస్తున్నారు. వీరంతా పేద కుటుంబాల వారు, కార్మిక కుటుంబాల వారు, వీరందరూ కార్పోరేషన్ స్థలములో నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. వీరికి పట్టాలు యివ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

30/379- విజయవాడ నగరంలో షుమారు 16 కొండ ప్రాంతం కల్గిన డివిజనన్లు ఉన్నవి. కొండ ప్రాంతం నందు సైడు డ్రైన్లు, మెట్లు రిపేర్లు జరగడం లేదు. కొన్ని ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ లేక నివాస ప్రజలు వర్షాకాలం తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు.

కావున నగరంలో కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకి మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే బడ్జెట్‌లో కేటాయించిన నిధుల ద్వారా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

31/380- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ డివిజన్ల మహిళలు కుట్టు శిక్షణా కేంద్రం నందు శిక్షణ పొందుచున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ వెంటనే కుట్టు మిషన్లు సప్లయి లేకపోవడం వలన పలు ఇబ్బందులకు గురి అవుచున్నారు.

కావున మహిళా కుట్టు మిషన్లు ప్రతి డివిజన్‌లో మహిళా కుట్టు శిక్షణ పొందిన వారికి సప్లయి చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ పల్లెం రవి కుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

32/381- కృష్ణలంక రాణిగారితోట 22వ డివిజన్‌లో వారధి ఫ్లై ఓవర్ దిగువన ఉన్నటువంటి సబ్-వే ఆనుకొని వున్న స్థలంను గతంలో "కమ్యూనిటీ హాల్" కోసం కేటాయించినారు. కానీ ఇంత వరకు నిర్మాణం జరుగలేదు. పైగా స్థలం ఖాళీగా ఉండటం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది, కావున ఆ స్థలంలో "కమ్యూనిటీ హాల్" ని త్వరగా నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

33/382- మన విజయవాడ వారధి (గుంటూరు - విజయవాడ హైవే) ఆనుకొని వున్న స్లోప్‌ని గ్రీనరీ చేస్తామని ఎప్పటి నుంచో అంటున్నారు. కాని దానికి సరైన చర్యలు ఇప్పటి వరకూ తీసుకోలేదు, ఆ ప్రాంతం గ్రీనరీ చేయలేకపోవడం వల్ల, ఆ స్థలం ఆక్రమణకి గురిఅవుతున్నది. పైగా హైవే కావటం వల్ల "CM" గారు వచ్చినప్పుడు కూడా చూడటానికి బాగుండదు. కనుక వీలైనంత తొందరగా దీనిని గ్రీనరీ లేదా స్టోన్ డిజైన్ చేయవల్సినదిగా కోరడమైనది.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

34/383- 2వ డివిజన్ శ్రీ నగర్ కాలనీలోని తిమ్మరుసు వీధి మరియు యలమంచిలి గౌరంగ బాబు గారి వీధి మధ్యలో గల రోడ్డునకు "డాక్టరు సిరిపురపు వినయ్ బాబు స్ట్రీట్" గా నామకరణం చేయుటకు ఆ కాలనీలోని వారు అంగీకార పత్రము ఇచ్చినారు. కావున ఈ పేరును ధృవపర్చవలసినదిగా కోరుతున్నాను.

35/384- 2వ డివిజన్ కరెన్సీ నగర్ నందలి డోర్ నెం.48-11/7-1 గా వున్నటువంటి రోడ్డుకు "తాతినేని సూర్యనారాయణ రావు వీధి"గా నామకరణము చేయుటకు ఆ కాలనీలోని అనేక మంది అంగీకారము తెలిపినారు. ఎవరికీ ఆక్షేపణలేని కారణముతో తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.

36/385- 2వ డివిజన్‌లోని నాగార్జునగర్‌లోని అంతర్గత రోడ్లన్నీ పాడైపోయినవి, కంకర లేచిపోయి, గోతుల మయంగా వున్నాయి. కాబట్టి కాలనీలోని రోడ్లన్నీ "పాచ్ వర్కు" చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

37/386- 2వ డివిజన్‌లోని మహానాడు రోడ్డు నుండి G.Square Hotel ప్రక్కన శ్రీరామ చంద్రానగర్ వెళ్ళు రోడ్డు చాలా గోతులుపడిపోయి సిటీ బస్సు కూడా ప్రయాణించుటకు ఇబ్బందిగా వున్నది. పైగా ఇది చాలా ఇరుకుగా కేవలం ఒక్క వాహనం వెళ్ళుటకు మాత్రమే వీలవుతుంది. కాబట్టి ఈ రోడ్డును వెడల్పుచేసి, బి.టి. రోడ్డు వేయవలసినదిగా కాలనీ వారి కోరిక మేరకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

38/387- 13వ డివిజన్‌లోని ఆచార్య రంగా నగర్‌లోని మెయిన్ రోడ్డు మొదటి రోడ్డు స్థానికంగా ఎన్నో సంవత్సరాల నుండి నివసించిన పెద్దలు శ్రీ కేశినేని వెంకయ్య గారు గతంలో టూరిస్ట్ ఆపరేటర్‌గా విజయవాడ ప్రజలకు అనేక సేవలందించినారు. పేరు పొందిన వారి పేరును ఆ యొక్క మెయిన్ రోడ్డుకు ఆయన పేరు పెట్టవలసినదిగా అక్కడి వారు కోరినారు. కనుక ఆ ఒక్క మెయిన్ రోడ్డుకు ఆచార్య రంగా నగర్ అని పిలువబడే కాలనీలోని ఒక్క మెయిన్ రోడ్డుకు కేశినేని వెంకయ్య వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/388- 13వ డివిజన్‌లోని జ్యోతి కన్వెన్షన్ ప్రక్కగా వెళ్ళు రోడ్డు మలుపులో వున్న బి.యస్.యన్.ఎల్., షెడ్డును అడ్డుగా వున్నదానిని తొలగించుటకు కౌన్సిల్ ఏర్పడినాక మొదటి కౌన్సిల్‌లో 2, 3 సార్లు ప్రతిపాదించి ఆమోదించటం జరిగింది. దాని ప్రకారమే ఆ షెడ్డును తొలగించటం జరిగినది. కనుక అది బి.యస్.యన్.ఎల్., వాళ్ళు మాది అని చెప్పటం జరిగింది. కనుక వారికి వేరే చోట నగరపాలక సంస్థ స్థలాన్ని కేటాయించి, ఆ సమస్యకు పరిష్కారం చేయవలసినదిగా ప్రతిపాదించి ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

40/389- 13వ డివిజన్‌లోని గ్రీన్‌ల్యాండ్ నుండి ఫకీర్ గూడెం వరకు ఉన్నటువంటి 6 అడ్డ రోడ్డును గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు వేసినారు. అవి బందరు కాల్వలోకి పెట్టినారు. అవి సక్రమంగా పారుట లేదు. వాటికి SC Sub-Plan నిధుల క్రింద వాటికి డ్రైనేజీ లైన్లు సరిచేసి సి.సి. రోడ్లు వేయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

41/390- న్యూ రాజ రాజేశ్వరీపేట నందు గల సీతారామ కాలనీలో మొత్తం 5 సందులు వున్నాయి. వాటికి సి.సి. రోడ్లు, సైడ్ డ్రైన్‌లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/391- 52వ డివిజన్‌లోని తమ్మిన దుర్గారావు నగర్, సుబ్బారాజు నగర్, ఇందిరా నాయక్ నగర్, నందమూరి నగర్ ప్రాంతాలలో నూతనంగా భవన నిర్మాణాలు జరుగుచున్నాయి. రాత్రి పగలు పనిచేయుచున్నారు. కావున, ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఆయా ప్రాంతాలలో క్రొత్త కరెంటు పోల్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

43/392- 52వ డివిజన్ నందు న్యూ రాజ రాజేశ్వరీ పేట నందు 2 స్థలాలు మరియు ఇందిరా నాయక్ నగర్ వున్న పార్కు కోసం కేటాయించిన స్థలాలకు అక్కడ గ్రీనరీ మరియు పిల్లలు ఆడుకొనేందుకు ఆట వస్తువులు మరియు ప్రహరీ గోడను ఏర్పాటుచేసి డెవలప్‌చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

44/393- 52వ డివిజన్ న్యూ రాజ రాజేశ్వరీ పేటలో వున్న అపార్టుమెంట్‌ల వద్ద వున్న ఖాళీ స్థలమును కమ్యూనిటీ హాల్‌గా నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:-**

45/394- విజయవాడ నగరంలోని పేద, మధ్య తరగతి ప్రజలు మురికివాడల నివాస ప్రాంతాల ప్రజల వైద్య సేవల నిమిత్తం 22 అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు చేయడమైనది. గత 20 సంవత్సరముల నుండి అర్బన్ హెల్త్ సెంటర్లలో డాక్టర్లు , వివిధ రకాల వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్వహణా బాధ్యతలు అపోలో లాంటి కార్పోరేట్ వైద్య సంస్థలకి అప్పగించాలని ప్రకటించారు. దీనివలన వైద్య సేవలు పొందడానికి పేద మధ్య తరగతి ప్రజలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుంది. కావున, నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్వహణ బాధ్యతలు డి.ఎం.హెచ్.ఓ., ద్వారా నిర్వహించాలని ప్రతిపాదించడమైనది.

46/395- కంట్రోల్ రూమ్ వద్ద తొలగించిన దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారి విగ్రహాన్ని మరలా యధాతధంగా పున: ప్రతిష్ఠించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్ , 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

47/396- స్థానిక 24వ డివిజన్ నందు గల దోబిఖానా నందు మరుగుదొడ్లు లేకపోవుట వలన స్త్రీలకు చాలా ఇబ్బందికరముగా వున్నది. కావున, త్వరితగతిన మరుగుడొడ్లను నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

48/397- స్థానిక 24వ డివిజన్ నందు గల " భ్రమరాంబపురం " లో ప్రజలకు రోడ్లు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్స్ అన్ని సౌకర్యాలు కలిగి షుమారు 70 సంవత్సరముల నుండి నివసించుచున్నారు. కానీ ఇంత వరకు వారికి పట్టాలు లేకపోవుట వలన విద్య, వివాహాలకు ఆర్థికముగా వారికి ఉపయోగపడు రీతిగా పట్టాలు ఇచ్చుటకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

49/398- స్థానిక 24వ డివిజన్ నందు గల పద్మావతి ఘాట్ వద్ద ఫుడ్ కోర్టు లేకపోవుట వలన ఆ యొక్క స్థానములో అసాంఘిక కార్యక్రమాలకు అనువుగా మారినది. కావున 24 గంటలు పనిచేసే రీతిగా ఫుడ్ కోర్టును ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

50/399- స్థానిక 36వ డివిజన్‌లో గల రూపా బార్ షాపు ఇండ్ల మధ్యన ఉండటం వలన స్థానికుల అసౌకర్యానికి గురవుతున్నారు. కావున ఆ బార్‌ని తొలగించడానికి చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

51/400- స్థానిక 36వ డివిజన్‌లో గల ఫోర్‌మెన్ బంగ్లా వద్ద టర్నింగ్‌లో ఉన్నటువంటి స్థలం కొండ పోరంబోకు స్థలం అని చెప్పడం జరిగినది. కొండ పోరంబోకు స్థలంలో ఇసుక, కంకర వ్యాపారం చేస్తూ ట్రాక్టర్స్ పెట్టి లోడింగ్, అన్-లోడింగ్ చేస్తున్నారు. దానివలన దారిలో ప్రయాణం చేసే ప్రయాణీకులకు ఇబ్బందికరముగా వుంటుంది. అంతే కాకుండా కంకర రోడ్డు మీద పడడం వలన ప్రయాణం చేసే టూ వీలర్స్ వెహికల్స్ స్లిప్ అయ్యి పడిపోయి యాక్సిడెంట్స్ జరుగుతున్నవి. కావున, ఆ స్థలంలో ఆక్రమణలు తొలగించి, ఫెన్సింగ్ వేయగలరు.

52/401- స్థానిక 36వ డివిజన్‌లో గల మోటూరు హనుమంతరావు స్కూల్‌లో గల రేకుల షెడ్ పూర్తిగా పాడైపోయి చిన్నపాటి వర్షానికి పూర్తిగా కారిపోవటం వలన పిల్లల చదువుకు అసౌకర్యం కలుగుచున్నది. అంతే కాకుండా పక్కనే ఉన్నటువంటి గోడ కూలిపోయే పరిస్థితులలో వున్నది. కావున, తక్షణమే ఆ స్కూల్ రిపేరు చేయించవలసినదిగా కోరుచున్నాము. లేని పక్షంలో పిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం వుంది. పిల్లలను దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

53/402- స్థానిక 36వ డివిజన్‌లో గల ఏనుగుల వారి వీధి, మధిర వారి వీధి, బడే సాహెబ్ వీధి, అబ్దుల్ రహమాన్ వీధి, ఇస్మాయిల్ వీధి, కట్టావారి వీధి, ఈ రోడ్లను సి.సి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

54/403- స్థానిక 36వ డివిజన్‌లో గల రూపా బార్ ఎదురుగా ఉన్నటువంటి దొడ్లను తొలగించి స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధముగా రైతు బజారును ఏర్పాటు చేయవలసినదిగాను, దొడ్లు ఉన్నటువంటి ప్రదేశములలో కొన్ని దొడ్లను తొలగించడం వలన ఖాళీగా ఉన్నటువంటి ప్రదేశములలో మూత్ర విసర్జన జరుపుట వలన స్థానికులు చాలా దుర్వాసనతో ఇబ్బందిపడుచున్నారు. కావున మరుగుదొడ్లను పూర్తిగా తొలగించి రైతు బజారును నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ గద్దె రామమోహన్, ఎం.ఎల్. ఏ. , విజయవాడ తూర్పు నియోజకవర్గము వారి ప్రతిపాదన:-**

55/404- కీ.శే. పుట్టగుంట సత్యన్నారాయణ గారు మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలో స్థిర నివాసం ఏర్పరచుకొని ఇచ్చటనే పరమపదించినారు. వీరు సివిల్ ఇంజనీరింగ్ చదివి, అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా, సూపరింటెండెంట్ ఇంజనీరుగా, మున్సిపాల్టీలో, కార్పోరేషన్‌లో పనిచేసియున్నారు. వీరు కనకదుర్గ అమ్మవారి దేవస్థానం మెంబరుగా, వి.జి.టి.ఎం. ఉడా డైరెక్టరుగా కూడా పనిచేసినారు. వీరు నిరంతరం విజయవాడ నగర ప్రజలకు మంచినీటి సప్లయి, రోడ్లు అభివృద్ధి, భూగర్భ డ్రైనేజీ అభివృద్ధికి కృషి చేసినారు. వీరు విజయవాడ నగరపాలక సంస్థకు అనేక సేవలు అందించియున్నారు. వీరు ప్రజాహిత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పరిష్కరించేవారు.

ఇటువంటి సేవలు చేసిన కీ.శే. పుట్టగుంట సత్యన్నారాయణ గారి పేరు శాశ్వతంగా గుర్తుండేలాగా మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీకి కీ.శే. పుట్టగుంట సత్యన్నారాయణ గారి పేరు పెట్టవలసినదిగా కోరుచున్నారు.

**శ్రీమతి పిన్నమనేని శివరంజని, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

56/405- 1వ డివిజన్‌లో ఆదర్శ కాలనీ, శ్రీ షిరిడీ సాయి నగర్ కాలనీ, ప్రశాంత కాలనీ వాసులకు సంబంధించిన రోడ్డు " సంఘము రోడ్డు" గా గత 70 సం .ములుగా వాడుకలో ఉన్న పేరును మూడు సం.ములుగా "శ్రీ వెల్లంకి రామయ్య" అనే పేరును పెట్టడం జరిగినది. ఈ పేరు మార్పిడి కారణంచేత ఆ ప్రాంత వాసులకు గుర్తింపు కార్డులలో అడ్రస్సు సంఘం రోడ్డుగా ఉండటం జరిగినది. కనుక పోస్టల్ డిపార్టుమెంట్ వారికి కొత్తగా వచ్చే వారికి సంఘం రోడ్డు అడ్రస్సు తెలియటం లేదు. కనుక "శ్రీ వెల్లంకి రామయ్య" అనే పేరును మార్చి " సంఘము రోడ్డు" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

57/406- 21వ డివిజన్‌లోని కోదండరామి రెడ్డి వీధిలోని రహమాన్ పార్కు నందు సూర్యారావు పేట, గవర్నర్ పేట సౌకర్యార్ధం పార్కులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేసి పార్కులో గ్రీనరీని డెవలప్‌మెంట్ చేయవలెనని స్థానిక ప్రజలు కోరుచున్నారు. అలాగే ఈ పార్కులో వ్యాయామశాల ఉండి ముందు భాగంలో చాలా ఖాళీ ప్రదేశం వున్నది. నిరుపయోగంగా వున్నది. అలా వాకింగ్ ట్రాక్‌తోపాటు గేటు కూడా శిధిలావస్థలో వున్నది. గేటు మరమ్మత్తులు చేయించి వాచ్‌మెన్ కూడా పెట్టవలసినదిగా కోరుచున్నాను. ఇది ప్రజలకు చాలా ఉపయోగకరంగా వుంటుంది. ఈ ప్రాంతంలో ట్రాక్‌లేక చాలా మంది కోరుచున్నారు.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

58/407- విజయవాడ నగరంలో కొండ ప్రాంత డివిజన్ల యందు మరియు కృష్ణలంక తదితర ప్రాంతాలలో గత 30 సంవత్సరముల నుండి పేద, మధ్య తరగతి ప్రజలు స్థిర నివాసంగా ఏర్పాటు చేయబడిన ఇల్లు 200 గజాల విస్తీర్ణం వరకు ఉన్న వారందరి స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పట్టాలిచ్చుటకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

59/408- విజయవాడ నగరంలో అన్ని డివిజన్ల యందు జన్మభూమిలాంటి రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా మరియు నగరపాలక సంస్థ 103 సిటిజన్ కేంద్రం ద్వారా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరపాలని కోరుతూ పేద, మధ్య తరగతి ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. కానీ గత సంవత్సర కాలంగా దరఖాస్తులు మంజూరు ప్రక్రియలో తీవ్ర జాప్యం కారణంగా లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతూ ఆఫీసు చుట్టూ తిరుగుచున్నారు.

కావున నగరంలో అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయుటకు సత్వర చర్యలు చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

60/409- విజయవాడ నగరం రాజధాని నిర్మాణ అభివృద్ధి ప్రాంతమునకు అతి చేరువలో ఉన్న ముఖ్య నగరంగా అభివృద్ధి చెందుచున్నందున నగరంలో నివసిస్తున్న పేద ప్రజలు నివాస గృహాలు లేక, అద్దెలు భరించలేక ఆర్థిక సమస్యలకు గురి అవుచున్నారు. అలాంటి నిరుపేద ప్రజలు రెవిన్యూ పౌర సేవా కేంద్రాలలోను మరియు నగరపాలక సంస్థ ద్వారా చేయబడిన వివిధ సంస్థల సర్వే రిపోర్టుల ద్వారా గుర్తించబడి ఫోటోలు తీసిన గుర్తింపు రశీదులు పొంది ఉన్నారు. వారందరూ శాశ్వత నివాస గృహాలు మంజూరుకై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన NTR గృహ నిర్మాణ పథకం అమలుకై ఎదురు చూస్తున్నారు.

కావున నగరంలో అర్హులైన పేదలందరికీ NTR గృహ నిర్మాణ పథకం ద్వారా శాశ్వత నివాస గృహాలు కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

61/410- 29వ డివిజన్ పరిధిలో గల రాము క్వారీ ఎదురు చర్చి నందు సైడ్ డ్రైన్స్ మరియు సి.సి. రోడ్లను నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

62/411- 29వ డివిజన్ నందు కనక దుర్గారెడ్డి కాలనీ నందు గల చివరి వీధి అండర్ గ్రౌండ్ డ్రైన్స్, సి.సి. రోడ్లు, సైడు డ్రైన్స్‌ను నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

63/412- 29వ డివిజన్ నందు గల ఊర్మిళా సుబ్బారావు నగర్ నందు పార్కు వెనుక వైపున ఉన్నటువంటి రోడ్డు మరియు బొమ్మారెడ్డి సీతారెడ్డిపేట కాలనీ నందు సైడ్ కాలువలు (డ్రైన్స్) ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

64/413- స్థానిక 29వ డివిజన్ నందు గల బ్రహ్మయ్య కాలనీ కబేళా వెనుక రోడ్డును సైడ్ డ్రైన్స్ మరియు సి.సి. రోడ్లు వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

65/414- స్థానిక 35వ డివిజన్ తాటికొండ వారి వీధిలో పల్లపు ప్రాంతములో యస్.సి. నివాసితులు నివాసము వుంటున్నారు. వర్షా కాలము తీవ్ర ఇబ్బందులు పడుచున్నందున మెరకలేపి సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/415- స్థానిక 35వ డివిజన్ పల్లపు ప్రాంతమైన యస్.సి. నివాసితులు నివాసము వుండు పెనుమాక దేవదాసు వీధిలో మురుగు కాలువ శిథిలమైనందున తిరిగి మురుగు కాలువ + సి.సి. రోడ్డు మెరకలేపి వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

67/416- స్థానిక 35వ డివిజన్ పల్లపు ప్రాంతమైన యస్.సి. నివాసితులు నివాసము వుండు "తిరుమలయ్య" వీధిలో మెరకలేపి సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

68/417- స్థానిక 35వ డివిజన్ పల్లపు ప్రాంతమైన యస్.సి. నివాసితులు నివాసము వుండు చిట్టినగర్ మసీదు ఎదురు గాంధీ బొమ్మ వీధిలో మెరకలేపి సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

69/418- స్థానిక 35వ డివిజన్ పల్లపు ప్రాంతమైన గొల్లపాలెం గట్టు బూష్టర్ వెనుక భాగమున వున్న "బావి" వీధిలో మెరకలేపి సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/419- స్థానిక 35వ డివిజన్‌లో వున్న నగరపాలక సంస్థ వేసిన బోరింగ్ పంపులు 90% పనిచేయక రిపేరులో వున్నవి. వాటిని రిపేరు చేయించగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పి. ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

71/420- స్థానిక 18వ డివిజన్ నందు గల ఉడ్‌పేట ప్రాంతములో గల ఎక్స్-ఎం.ఎల్.ఏ., జైరాజు వీధి, రెల్లి వీధి, మీసాల వారి వీధి, గాబ్రియేలు గారి చర్చి వీధులకు (యు.జి.డి.) అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు సి.సి. రోడ్డులను నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

72/421- స్థానిక 18వ డివిజన్ నందు గల గిరిపురం నందు "ఇందుపల్లి జైరాజు వీధి" పంది ఏసేబు వీధి దుర్గం సత్యం వీధి, కొడాలి ఇజ్రాయేలు వీధి, దొండపాటి ఎల్లయ్య వీధులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు CC రోడ్లను నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

73/422- విజయవాడ నగరపాలక సంస్థ 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు దర్గా రోడ్డు డోర్ నెం.6-13/1-63 నివాసి కొండపు రాము, సాయి కుమారి దంపతుల కుమార్తె కుమారి కొండపు హారికా జ్యోతి ది.19-10-2016న డెంగ్యూ విష జ్వరం వలన మరణించినది. మరణించిన హారికా జ్యోతి తలిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెంది, హాస్పటల్ చికిత్స నిమిత్తం తీవ్ర ఇబ్బందులకు గురి అవుచూ ఇంటి అద్దెలు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నారు.

కావున డెంగ్యూ విష జ్వరమునకు మరణించిన కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా ద్వారా JnNURM నివాస గృహం కేటాయించాలని కుటుంబాన్ని ఆర్థికంగా చేయూతనిచ్చిన సాంప్రదాయాన్ని అనుసరించి కొండెపు హారికా జ్యోతి తలిదండ్రులకు కూడా JnNURM నివాస గృహాన్ని కేటాయించి ఆ పేద కుటుంబానికి సహాయం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

74/423- కృష్ణా పుష్కరాలకు విడుదలైన నిధుల వినియోగం, అభివృద్ధి, పెండింగ్ పనులపై చర్చ జరపాల్సిందిగా కోరుచున్నాము. కొన్ని పనుల్లో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపించాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

75/424- 13వ డివిజన్‌లోని చంద్రమౌళీపురంలోని పి.భాస్కరరావు (డాక్టర్) ఎన్నో సం.ల నుండి స్థిర నివాసులుగా వున్నారు. గతంలో ఆయన డాక్టర్ వృత్తి చేస్తూ ఎంతో మందికి సేవలు అందించినారు. కనుక, ఆయన జ్ఞాపకార్థం చంద్రమౌళీపురం లోని మెయిన్ రోడ్డు - బందరు రోడ్డు నుండి జ్యోతి కన్వెన్షన్ హాలు వరకు వున్న మెయిన్ రోడ్డుకు కీ.శే. పి.భాస్కరరావు పేరు పెట్టమని ప్రజలు కోరుచున్నారు. కనుక వారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

76/425- 13వ డివిజన్ లోని మదర్ థెరిస్సా బొమ్మ వద్ద వున్న టెలిఫోన్ ఎక్స్ఛేంజి క్వార్టర్స్ వున్నాయి. అక్కడ రోడ్డు వైడనింగ్ జరుపుటకు కార్పోరేషన్ వారు నిర్ణయం తీసుకునియున్నారు. కనుక, త్వరితగతిన ఆ యొక్క రోడ్డును వైడనింగ్ చేయుటకు టెలిఫోను క్వార్టర్స్ వారితో చర్చలు జరిపి వైడనింగ్‌లో కావలసిన స్థలమును తీసుకుని త్వరగా ఆ రోడ్డును ప్రజల సౌకర్యార్థం విస్తరింప చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ ఎమ్.ఎల్.ఏ. గారి ప్రతిపాదన:-**

77/426- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారి తీర్మానం నెంబరు:13/249 నందు 59 డివిజన్ కండ్రిక నందు గల 1762.76 చ. గజముల ఖాళీ స్థలాన్ని అద్దె ప్రాతిపదిక మీద IOCL లేదా HPCL మరి ఏ ఇతర గ్యాస్ కంపెనీలకైనా లీజుకి ఇవ్వడం ద్వారా కొత్త CNG ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకుగాను తీర్మానించుచూ నగరపాలక సంస్థ నిబంధనలకు లోబడి ప్రతిపాదిత గ్యాస్ కంపెనీలు ఏమైనా ముందుకు వచ్చినా స్థలము లీజుకు ఇచ్చుటకు తీర్మానించిన విషయమును చదవటమైనది.

కానీ సదరు స్థలము నగరపాలక సంస్థకు చెందిన ఓపెన్ సైట్ అయినందున లీజుకు ఇచ్చుటకుగాను గవర్నమెంటు వారి ఉత్తర్వులు G.O.Ms.No.72 MA, Dt.20-2-2002 ప్రకారం ఓపెన్ సైట్లను ప్రజా ఉపయోగమునకు మాత్రమే ఇచ్చుటకు అవకాశం ఉన్నదని అధికారులు తెలియజేసినారు.

నగరములో షుమారు 8000 పర్మిట్ గల CNG ఆటోలు తిరుగుచున్నవి. వీటన్నిటికీగాను విజయవాడ నగరములో పాముల కాలువ (జక్కంపూడి) వద్ద ఒకే ఒక్క CNG ఫిల్లింగ్ స్టేషన్ కలదు. దీని అనుబంధ ఫిల్లింగ్ స్టేషన్లు సింగ్‌నగర్, భవానీపురం, రామవరప్పాడు నందు కలవు. ప్రతి నిత్యము CNG ఆటో వారు తప్పనిసరిగా రోజుకు ఒకసారి వారి యొక్క ఆటో గ్యాస్ ట్యాంకు నింపుకోవలసి యున్నది. ప్రస్తుతము ఉన్న ఫిల్లింగ్ స్టేషన్ల సామర్థ్యము 8000 ఆటోలకు సరిపడా లేదు. గ్యాస్ నింపుకొనుట కొరకు ఒక్కొక్క ఆటో ప్రతిరోజూ కనీసం 3 గం. నుండి 6 గం. సమయం బంక్ వద్ద వరుసలో ఉండవలసి వస్తుంది. అంతే కాకుండా గ్యాస్ లైను రిపేరు చేసినపుడు, ఏమైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు 2, 3 రోజులపాటు గ్యాసు అందుబాటులోనికి రావడం లేదు. దీనివలన ఆటో కార్మికులు, ప్రజలు ఇబ్బందికి గురవుచున్నారు.

ఈ యొక్క ఇబ్బందిని అధికమించుటకుగాను నూతన ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత కలదు.

ఈ సందర్భంగా తెలియజేయునది ఏమనగా 51వ డివిజను, అయోధ్యానగర్ బుడమేరు కట్టవద్ద NTS No.12 నందు 3000 చ. గజాలు నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలము కలదు. సదరు స్థలము మెయిన్‌రోడ్డు ఆనుకొని యున్నది మరియు CNG బంక్ ఏర్పాటుకు అనువుగా యున్నది.

కావున 51వ డివిజన్ అయోధ్యానగర్ బుడమేరు కట్ట వద్ద NTS No.12 నందు గల 3000 చ. గజాలు ఖాళీ స్థలాన్ని అద్దె ప్రాతిపదిక మీద IOCL లేదా HPCL మరి ఏ ఇతర గ్యాస్ కంపెనీలకైనా లీజుకి ఇవ్వడం ద్వారా కొత్త CNG ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి CNG ఆటోలకు గ్యాస్ కొరతను తీర్చగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

78/427- 4వ డివిజన్ పరిధిలోని బెత్లెహెం నగర్ అంబేద్కర్ బొమ్మ దిగువ భాగంలో అడ్డ సందులోకి వేస్టు వాటర్ డ్రైనేజి నీరు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నము 12 గంటల వరకు రోడ్డు మీద మురికి నీరు నిల్వ వుంటుంది. బెత్లెహెం నగర్‌లోని వాటర్ మరియు కార్మిక నగర్ కొండ ప్రాంతములోని వేస్ట్ వాటర్ అంతా కలసి అండర్ గ్రౌండ్ పైపుల ద్వారా పోతుంది. ఈ అండర్ గ్రౌండ్ పైపు లోకి సిల్ట్ మరియు చెత్తా చెదారం వగైరా మొత్తం అంతా ఈ అండర్ గ్రౌండ్ పైపు లైను ద్వారా వెళ్ళవలసి వున్నది. ఈ అండర్ గ్రౌండ్ పైపు లైను సుమారుగా రోడ్డు నుండి 12 అడుగుల లోతులో వుంటుంది. ఈ పైపులోని వాటర్ వెళ్ళకుండా ఆ దిగువ ప్రాంతములోకి వేస్ట్ వాటర్ రోడ్డు మీద 2 అడుగుల మేర నిలుస్తుంది. ప్రతి రోజు నిత్యం ఇదే విధంగా వుంటుంది. దీని వలన ప్రజలు నడవడానికి గాని, వాహనదారులు గాని, స్కూల్ పిల్లలు గాని తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ఈ మార్గంలో నడవాలంటేనే జనం భయభ్రాంతులై రోగాల బారినపడుతున్నారు. కావున, దానికి శాశ్వత పరిష్కారం చూపగలరని కోరుచున్నాను.

79/428- 4వ డివిజన్ పరిధిలో కొత్తగా బోర్ పంపులు మరియు బోర్ పంపులు రిపేరు చేయవలసి వున్నవి. కుమ్మరి బజార్‌లో కొత్తగా ఒక బోర్ పంపు, బెత్లెహెం నగర్, అంబేద్కర్ బొమ్మ దగ్గర వెల్డింగ్ షాపు వెనుక యానాదుల బజార్‌లో ఒక కొత్త బోర్ పంపు, బెత్లెహెం నగర్ చిన చర్చి రోడ్డులో కొండ ప్రాంతంలో ఒక బోరు పంపు, కార్మిక నగర్ (మాచవరం) కొండ పైన ఒక బోరు పంపు కొత్తది వేయవలసి ఉన్నది. మరియు కొన్ని చోట్ల బోర్ పంపులు రిపేరు చేయవలసి వున్నది. కావున, ప్రజల సౌకర్యార్థం త్వరితగతిన పనులు ప్రారంభించవలసినదిగా కోరుచున్నాను. రానున్న ఎండా కాలంలో ప్రజలు నీటికి ఇబ్బంది పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన నీటి ఎద్దడిని నివారించవలసినదిగా కోరుచున్నాను.

80/429- 4వ డివిజన్ పరిధిలో ప్యాచ్ వర్క్స్ చాలా చోట్ల వేయవలసివున్నది. వాటర్ పైపు లైను కోసం త్రవ్విన కాలువలు తీయడానికి కొంత భాగం పగులగొట్టి, కొంత వరకు రోడ్డు పాడైపోయి, గుంతలుపడి ఉన్నాయి. దీని వలన ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మరీ ముఖ్యంగా కుమ్మరి బజార్, పడవల రేవు, బెత్లెహెం నగర్ హైస్కూల్ రోడ్డు, అనూ టెక్నో స్కూల్ రోడ్డు, వాణి స్కూల్ రోడ్డులో ప్యాచ్ వర్క్‌లు ఎక్కువగా వున్నాయి. దీనివలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురిఅవుతున్నారు. వాహనదారులు కూడా యాక్సిడెంట్‌లకు గురిఅవుతున్నారు. కావున, ఈ ప్యాచ్ వర్కులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా తగు జాగ్రత్తలు తీసుకొని ప్యాచ్ వర్కు పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

81/430- 2వ డివిజన్ కరెన్సీ నగర్‌లోని పంట కాలువ సరిహద్దు మీద గల 60 అడుగుల రోడ్డునకు గల 7వ క్రాస్ రోడ్డునకు "పాతూరి రామారావు రోడ్డు" గా నామకరణము చేయుటకు కాలనీ వారు అంగీకరించినారు. కావున, పై తెల్పిన పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (ఈ ప్రతిపాదనతో 7వ క్రాస్ రోడ్డులోని నివాసితుల సంతకములతో కూడిన లేఖను జతపర్చడమైనది).

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

82/431- అర్బన్ హెల్త్ సెంటర్లలో గత 10 సం.ల నుండి వివిధ సేవలు అందిస్తున్న వైద్యులను ఆయుర్వేద హాస్పటల్‌లో నియమించుటకు ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా ప్రార్ధన. విజయవాడ (VMC) పరిధిలో 10 సెంటర్లలో ఆయుర్వేద వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్యశాలలలో staff అందరూ ఉన్నారు. వైద్యుడు లేడు. వైద్యుడు లేకుండా గత 7 సం.ల నుండి వైద్యులను నియమించుట లేదు. ఇప్పుడు అర్బన్ హెల్త్ సెంటర్ లో ఉన్న డాక్టర్స్‌ను Appollo లో వారు తీసుకోనందున వారిని ఆయుర్వేద వైద్యశాలలో నియమించవలసినదిగా ప్రార్ధన.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

83/432- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో మరియు కంసాలి పేటలో సైడ్ డ్రైన్స్ పగిలిపోయి చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. పాత రాజరాజేశ్వరీ పేట సిటీ కేబుల్ ఆఫీసు రోడ్డు అసలు సైడ్ డ్రైన్స్ లేక వర్షాకాలం వస్తే నీళ్లు నిలబడిపోతున్నాయి. యిక్కడ సైడ్ డ్రైన్స్‌కట్టి 20 ఏళ్ళు అయినది, కాబట్టి ఈ పేటలో ఎత్తు పల్లాలు సరిచేసి కాలువలోకి నీళ్లు వెళ్లేలాగా పాడైపోయిన సందులలో క్రొత్తవి నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

84/433- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేట సుబ్బరాజు నగర్ దగ్గర రోడ్డు చాలా అధ్వాన్నంగా వున్నది. ప్రజలు చీకటిలో వెళ్లాలన్నా చాలా ఇబ్బందులు పడుచున్నారు. అక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు మంచి నీళ్ల పైపు లైన్ వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

85/434- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో మంచి నీళ్లు తాగటానికి చాలా ఇబ్బందులు పడుచున్నారు. కనీసం చేతి పంపు బోరింగ్ కూడా లేదు. మహంకాళమ్మ గుడి రోడ్డు రిగ్ బోరింగ్‌లు 2 వేయించవలసినదిగా మరియు కంసాలిపేటలో 2 రిగ్ బోరింగ్‌లు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

86/435- విజయవాడ నగరపాలక సంస్థలో గత 10 సం.ములుగా వివిధ రకాలుగా వైద్య సేవలందిస్తున్న ఆయుష్ వైద్యులను ఆయుష్ వైద్యశాలలో నియమించుట కొరకు.

గత 7 సం.ములుగా వి.యం.సి. పరిధిలో వున్న ఆయుష్ (ఆయుర్వేద, యునాని, హోమియో) వైద్యశాలలలో వైద్యుల నియామకం జరుగుట లేదు. వి.యం.సి. పరిధిలో వున్న ఆయుష్ వైద్యశాలలలో సిబ్బంది మరియు మందుల కొరత లేదు. సిబ్బంది మరియు మందులు పుష్కలంగా ఉన్నాయి. కేవలం ఒక్క వైద్యుడు కూడా లేడు. కావున, గత 10 సం.ములుగా వి.యం.సి. పట్టణ ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఆయుష్ వైద్యులను తిరిగి వి.యం.సి. పరిధిలో వున్న ఆయుష్ వైద్యశాలలలో నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

87/436- విజయవాడ నగరపాలక సంస్థ అర్బన్ హెల్త్ సెంటరు నందు కమ్యూనిటీ ఆర్గనైజర్స్‌గా పనిచేయుచున్న 22 మంది ఆశా వర్కర్స్ వున్నారు. వీరు నగరమంతా తిరిగి ప్రజలతో స్వచ్ఛ భారత్, పరిశుభ్రత ఆరోగ్య విధానాలపై ప్రజలలో అవగాహన కల్పించుట, మెడికల్ క్యాంపులు నిర్వహించుట, మొదలగు అనేక అంశములపై ప్రజలను చైతన్యవంతం చేయుటలో పాల్గొంటున్నారు. మరియు వీరందరూ పట్టభద్రులుగా వున్నారు.

వీరందరినీ సి.యం.హెచ్.ఓ., పరిధి నుండి డి.యం.హెచ్.ఓ., పరిధిలోనికి మార్చుచున్నారు. కానీ వీరందరినీ నగరపాలక సంస్థ సి.యం.హెచ్.ఓ., పరిధిలోనే వుంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

88/437- విజయవాడ నగరపాలక సంస్థ 13వ డివిజన్‌లోని మల్లు అనంతరాములు స్కూలును ఇంగ్లీషు మీడియం స్కూలుగా మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*****

## దీ.25-11-2016 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

89/438- గౌరవనీయులైన పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ గారు విజయవాడ నగరపాలక సంస్థ నందు ఉన్నత విద్య బోధించుటకు పాఠశాలలో తరగతి గదులను డిజిటల్ క్లాస్ రూమ్స్‌గా మార్చవలసినదిగా కోరియున్నారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గల 28 ఉన్నత పాఠశాలల నందు "Project Vidyavani in Municipal Schools of VMC" ద్వారా షుమారు 197.00 లక్షలతో మొదటి విడతగా 9వ తరగతి గదులను డిజిటల్ క్లాస్ రూమ్స్‌గా మార్చుటకు మరియు సి.వి.ఆర్ స్కూలు ప్రాంగణం నందు డిజిటల్ క్లాస్ రూమ్ స్టూడియో ఏర్పాటుకు అంచనాలు తయారు చేయడమైనది. ఈ మొత్తములో 30% నిధులు కార్పోరేషన్ జనరల్ బడ్జెట్ నుండి ఖర్చు చేయుచూ, మిగిలిన నిధులు కాంట్రాక్టర్ / కన్సల్టెంటు వారు భరించు విధముగా ఈ ప్రాజెక్టును నాలుగు సంవత్సరములపాటు నిర్వహించుటకు E.O.I ద్వారా టెండర్లు పిలుచుటకు, 30% నిధులు మరియు నాలుగు సంవత్సరములపాటు నిర్వహణ కొరకు అగు ఖర్చులను కార్పోరేషన్ వారు భరించు విషయమ్ముపై తగు నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.K2-115988/16)

90/439- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి జి.ఓ.ఎమ్.ఎస్. నెం.57 M.A. & U.D., తేది: 10-2-2010 నందు జారీ చేయబడిన ఉత్తర్వుల ననుసరించి మరియు గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955లోని సెక్షను 8A & 8Bలో నిర్వచించబడిన ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ 59 వార్డులకు ప్రతి వార్డుకు ఒక వార్డు కమిటీ ఏర్పాటు చేయుటకు అర్హత కలిగిన వ్యక్తుల నుండి ఆగష్టు-2014 సం.లో దరఖాస్తులు ఆహ్వానించటమైనది. దరిమిలా ఈ క్రింద పేర్కొన్న విధముగా దరఖాస్తులు స్వీకరించటమైనది. మొత్తం 59 వార్డులకు అవసరమైన వార్డు కమిటీల సభ్యుల సంఖ్య = 354.

| వార్డు కమిటీ సభ్యుల ఎంపిక కొరకు వచ్చిన దరఖాస్తుల వివరములు | మొత్తము |
|---|---|
| మొత్తం వచ్చిన దరఖాస్తుల సంఖ్య | 422 |
| అర్హత గల దరఖాస్తుల సంఖ్య | స్త్రీ 61<br>పు 117 } 178 |
| అర్హతలేని దరఖాస్తుల సంఖ్య | 244 |

అర్హులైన వారిలో వార్డుల వారీగా అర్హత పొందిన 178 మందిని వార్డు కమిటీ మెంబర్లుగా నామినేట్ చేయుటకుగాను ప్రత్యేక కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

దరిమిలా కౌన్సిల్ వారు చర్చించి వారి తీర్మానం నెం.299, తేది: 24-9-2014 నందు క్రొత్త వార్డు కమిటీల ఏర్పాటుకు సంబంధించిన చర్యలను ఎక్కడా తీసుకోబడుట లేదనియూ, రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఒక్క విజయవాడ నగరపాలక సంస్థలోనే ఈ విధమైన వార్డు కమిటీలు ఏర్పాటు సమంజసముకాదని భావిస్తూ సదరు G.O.Ms.No.57 MA&UD Dept., Dt.10-2-2010ను రద్దుపరచవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించడమైనది.

తదుపరి సదరు తీర్మానమును ప్రభుత్వము వారికి ఈ ఆఫీసు లేఖ Rc.No.131311/2014, dt.2-10-2014 ద్వారా పంపించుచూ తగు ఉత్తర్వులు కోరడమైనది.

తదుపరి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారు వారి సర్క్యులరు Roc.No.9704/2014-D1-2, తేది: 2-11-2016 నందు GHMC Act 1955 స్టాట్యుటరీ ప్రొవిజన్స్ ప్రకారం మరియు G.O.Ms.No.57 MA, Dt.10-2-2010 ఉత్తర్వుల ప్రకారం వార్డు కమిటీల ఫార్మేషన్ చేయవలసి యున్నదని ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని కార్పోరేషన్ల కమీషనర్లతోపాటు విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనది.

అందుచేత డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారు వారి సర్క్యులరు Roc.No.9704/2014-D1-2, తేది: 2-11-2016లో గల ఉత్తర్వులు అమలు చేయుటకున్నూ మరియు 59 డివిజన్లకు "వార్డు కమిటీలు" ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.No.M1-131311/2014)

91/440- Dr. NTR Health University Junction నుండి ఆటోనగర్ వరకు గల మహానాడు రోడ్డు అత్యంత ఆవశ్యకమైనది. ఏలూరు రోడ్డుపై రామవరప్పాడు జంక్షన్ మరియు బెంజ్ సర్కిల్ నుంచి ఆటోనగర్ ద్వారా వివిధ ప్రదేశములకు ట్రాఫిక్ నియంత్రించుటకు ఈ రోడ్డు అతి ప్రధానమైనది. మరియు కనకదుర్గ నగర్, కామినేని నగర్, గణేష్ నగర్ మొదలగు కాలనీలకు ఈ రోడ్డు ద్వారా రవాణా సౌకర్యం కలదు.

ఇంత ప్రాముఖ్యము, ఆవశ్యకత ఉన్న మహానాడు రోడ్డు ప్రస్తుతం క్షీణ దశలో ఉన్నది. మరియు ప్రస్తుతమున్న రోడ్డు ట్రాఫిక్ నియంత్రణకు సరిపడుట లేదు.

కావున సదరు మహానాడు రోడ్డును 2వ డివిజన్‌లోని ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు నుండి బల్లెం వారి వీధి వరకూ ఇరు వైపులా 10.00 మీటర్ల చొప్పున వెడల్పుచేసి రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించుటకు ప్రతిపాదించి రూ.199.85 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

పై పనికి అవసరమగు నిధులను SFC నాన్-ప్లాన్ రోడ్డు గ్రాంట్‌కు మంజూరైన మిగుల నిధుల నుండి వినియోగించుటకు ప్రతిపాదించడమైనది.

పైన తెలుపబడిన పని అత్యంత ఆవశ్యకము మరియు విస్తృత ప్రజా ప్రయోజనములతో ముడిపడి యున్నందున కౌన్సిల్ వారి నిర్ణయమునకు లోబడి టెండర్లను ఆహ్వానించుట జరిగినందున ఆ విధముగా తీసుకున్న ఆఫీసు వారి చర్యను ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE3-147252/2016)

92/441- Dr. NTR Health University Junction నుండి ఆటోనగర్ వరకు గల మహానాడు రోడ్డు అత్యంత ఆవశ్యకమైనది. ఏలూరు రోడ్డుపై రామవరప్పాడు జంక్షన్ మరియు బెంజ్ సర్కిల్ నుంచి ఆటోనగర్ ద్వారా వివిధ ప్రదేశములకు ట్రాఫిక్ నియంత్రించుటకు ఈ రోడ్డు అతి ప్రధానమైనది. మరియు కనకదుర్గ నగర్, కామినేని నగర్, గణేష్ నగర్ మొదలగు కాలనీలకు ఈ రోడ్డు ద్వారా రవాణా సౌకర్యం కలదు.

ఇంత ప్రాముఖ్యము, ఆవశ్యకత ఉన్న మహానాడు రోడ్డు ప్రస్తుతం క్షీణ దశలో ఉన్నది. మరియు ప్రస్తుతమున్న రోడ్డు ట్రాఫిక్ నియంత్రణకు సరిపడుట లేదు.

కావున సదరు మహానాడు రోడ్డును 2వ డివిజన్‌లోని మహానాడు రోడ్డును నేషనల్ హైవే-V నుండి ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు వీధి వరకూ ఇరు వైపులా 10.00 మీటర్ల చొప్పున వెడల్పుచేసి రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించుటకు ప్రతిపాదించి రూ.398.80 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

పై పనికి అవసరమగు నిధులను రోడ్డు గ్రాంట్ ప్లాన్ / నాన్-ప్లాన్‌ల నందు మిగిలిపోయిన నిధులు మరియు ఇంకనూ అదనముగా అవసరమైన నిధులు సాధారణ బడ్జెట్ నుండి వినియోగించుటకు ప్రతిపాదించడమైనది.

పైన తెలుపబడిన పని అత్యంత ఆవశ్యకము మరియు విస్తృత ప్రజా ప్రయోజనములతో ముడిపడి యున్నందున కౌన్సిల్ వారి నిర్ణయమునకు లోబడి టెండర్లను ఆహ్వానించుట జరిగినందున ఆ విధముగా తీసుకున్న ఆఫీసు వారి చర్యను ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE3-147249/2016)

93/442- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 14వ డివిజన్ నందు గల పోలీసు కాలనీ డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నుండి రామలింగేశ్వరనగర్ కట్టపై గాయత్రీ రోడ్డు వరకు గల 600 mm పంపింగ్ లైన్ పూర్తిగా పాడైపోయి తరచుగా లీకులు ఏర్పడుచూ పాదచారులకు మరియు ట్రాఫిక్‌నకు ఇబ్బంది కలిగించుచున్నది.

అందుపై అధికారుల ఆదేశముల మేరకు పాడైపోయిన పాత డ్రైనేజి పంపింగ్ లైను స్థానములో క్రొత్త డ్రైనేజి పంపింగ్ లైనును వేయుటకుగాను రూ.198.00 లక్షలతో అంచనా తయారు చేయడమైనది.

సదరు పనిని చేపట్టుటకుగాను 2010-11వ సంవత్సరమునకు విడుదల కాబడిన $13^{th}$ ఫైనాన్స్ నిధులతో వెటర్నరీ కాలనీ నందు 24 x 7 వాటర్ సప్లై కొరకు కేటాయించిన పనికి బదులుగా పై పనిని చేపట్టుటకుగాను నిర్ణయించి ప్రజల సౌలభ్యము కొరకు మరియు $13^{th}$ ఫైనాన్స్ నిధులను డిశంబరు-2016 లోపుగా వినియోగించుకొనవలసి ఉన్నందున సదరు పైన తెలిపిన పనికి టెండర్లు పిలుచుట జరిగినది.

కావున అట్లు టెండర్లు పిలిచిన ఆఫీసు వారి చర్యను ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.EE3-154073/2016)

94/443- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 14వ డివిజన్‌లోని రామలింగేశ్వరనగర్ పాత STP నుండి ఆళ్ళ చల్లారావు రోడ్డు వరకు గల 600 mm పంపింగ్ లైన్ పూర్తిగా పాడైపోయి తరచుగా లీకులు ఏర్పడుచూ పాదచారులకు మరియు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించుచున్నది. పాడైపోయిన 600 mm డ్రైనేజి పంపింగ్ లైను స్థానములో క్రొత్త డ్రైనేజి పంపింగ్ లైను పనిని చేపట్టుటకుగాను రూ.198.00 లక్షలతో అంచనా తయారు చేయడమైనది.

సదరు పనిని చేపట్టుటకుగాను 2012-13, 2013-14 మరియు 2014-15వ సంవత్సరములకు విడుదల కాబడిన $13^{th}$ ఫైనాన్స్ నిధులతో వివిధ పనులు చేపట్టగా మిగిలిన మొత్తము నుండి చెల్లింపు జరుపుటకుగాను నిర్ణయించి ప్రజల సౌలభ్యము కొరకు మరియు

13th ఫైనాన్స్ నిధులను డిశంబరు-2016 లోపుగా వినియోగించుకొనవలసి ఉన్నందున సదరు పైన తెలిపిన పనికి టెండర్లు పిలుచుట జరిగినది.

కావున అట్లు టెండర్లు పిలిచిన ఆఫీసు వారి చర్యను ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE3-154076/2016)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

95/444 - విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో JNNURM-BSUP ప్రాజెక్ట్ క్రింద 28,152 గృహములు G + 3 రూపములో నిర్మించుటకు మంజూరు చేయడమైనది. స్థలం లభ్యతనుబట్టి నగరపాలక సంస్థ వారికి చెందిన స్థలముల యందు అదే విధముగా జిల్లా పరిపాలన యంత్రాంగము వారి చొరవతో గొల్లపూడి, జక్కంపూడి గ్రామ రైతుల వద్ద నుండి 60:40 నిష్పత్తిలో సేకరించి, ఆపై నగరపాలక సంస్థకు బదలాయించడమైనది. పై స్థలములలో 18,176 గృహములు నిర్మాణం చేపట్టుట జరిగినది. వాటి వివరములు, పురోగతి మరియు ఆర్థిక వెసులుబాటు పొందుపర్చడమైనది.

| Sl. No. | Name of the project | No. of Dwelling Units Sanctioned | No. of Dwelling Units Dropped | No. of Dwelling Units Taken Up | Sanctioned DPR Funding Pattern Rs. In. Cr. | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | Project Cost Rs. In Cr. | GoI | GoAP | VMC |
| 1 | Construction of 15,000 Houses for the rehabilitation of flood victims of river Krishna & Budameru Vagu along with infrastructure development in VMC area. - Phase-1 | 15.000 | 1,240 | 13,760 | 258.74 | 129.37 | 51.75 | 77.62 |
| 2 | DPR for providing 6752 G+3 housing and in-situ infrastructure in 22 Slums located in Circle-1 of VMC. - Phase-2 | 6,752 | 5,920 | 832 | 190.88 | 91.68 | 36.67 | 62.53 |
| 3 | Construction of 3,200 houses along with infrastructure under BSUP for Project-A (Gollapudi) - Phase-3 | 3,200 | 512 | 2,688 | 97.98 | 48.99 | 19.60 | 29.39 |
| 4 | Construction of 3,200 houses along with infrastructure under BSUP for Project-B (Opp. Alankar Industries) - Phase-4 | 3,200 | 2,304 | 896 | 97.97 | 48.99 | 19.60 | 29.38 |
| | **Total** | **28,152** | **9,976** | **18,176** | **645.57** | **319.03** | **127.62** | **198.92** |

పైన చూపిన విధముగా, స్థల లభ్యతలేని కారణముగా కౌన్సిల్ వారి అనుమతితో తీర్మానము నెం.572, తేది: 14-11-2014 ద్వారా 9,976 ఇళ్ళను ఉపసంహరించు కొనుటకు ప్రభుత్వానికి తెలియజేయడమైనది. విజయవాడ నగరపాలక సంస్థచే నిర్మాణము చేపట్టబడిన గృహములు, ఫేజ్-I 93%, ఫేజ్-II పూర్తిగా, ఫేజ్-III 30% మరియు ఫేజ్-IV 57% పూర్తికాబడినవి, మిగిలిన 4,512 గృహములు పూర్తి చేయుటకు, ప్రభుత్వము వారికి సమర్పించిన సవరించబడిన ప్రాజెక్ట్ రిపోర్ట్ ననుసరించి క్రింద తెలియజేయబడిన విధముగా ఆర్థిక సమకూర్పు అవసరమైయున్నది.

| Sl. No. | Name of the project | No. of Dwelling Units taken up | Funding Pattern Rs. In. Cr. | | | |
|---|---|---|---|---|---|---|
| | | | Revised Project Cost Rs. In Cr. | GoI | GoAP | VMC |
| 1 | Construction of 15,000 Houses for the rehabilitation of flood victims of river Krishna & Budameru Vagu along with infrastructure development in VMC area. - Phase-1 | 13,760 | 372.90 | 118.68 | 115.26 | 138.96 |
| 2 | DPR for providing 6752 G+3 housing and in-situ infrastructure in 22 Slums located in Circle-1 of VMC. - Phase-2 | 832 | 90.20 | 38.27 | 20.71 | 31.22 |
| 3 | Construction of 3,200 houses along with infrastructure under BSUP for Project-A (Gollapudi) - Phase-3 | 2688 | 98.05 | 41.15 | 24.18 | 32.72 |
| 4 | Construction of 3,200 houses along with infrastructure under BSUP for Project-B (Opp. Alankar Industries) - Phase-4 | 896 | 36.55 | 13.72 | 11.75 | 11.08 |
| | **Total** | **18,176** | **597.70** | **211.82** | **171.90** | **213.98** |

విజయవాడ నగరపాలక సంస్థ యొక్క ఆర్థిక స్థితిగతులను దృష్టిలో వుంచుకొని ది.18-04-2016న ప్రిన్సిపల్ సెక్రటరీ, యం.ఏ. అండ్ యు.డి., వారి JnNURM పనుల తనిఖీ సమయములో ఇంకా పూర్తి చేయవలసిన అనగా వివిధ నిర్మాణ దశలలో వున్న 4,512 ఇళ్ళను JnNURM మిషన్ కాలము పూర్తి కాబోయేలోపు నిర్మాణములు పూర్తి చేయుటకు ఇంకనూ అవసరమైన రూ.117.92 కోట్లు వడ్డీలేని రుణము క్రింద మంజూరు చేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారిని ది.18-04-2016న గల ఈ కార్యాలయం లేఖ ద్వారా కోరడమైనది.

తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు ఉత్తర్వులు నెం.G.O.Ms.No.221 MA & UD (UBS), Dept., Dt.29-08-2016 ద్వారా రూ.100 కోట్లను HUDCO వారి వద్ద నుండి రుణము పొందుటకు అనుమతించడమైనది. సదరు రుణముపై ప్రభుత్వము కేవలం గ్యారంటీ మాత్రమే ఇచ్చేలాగున మరియు ఏ విధమైన ఆర్థికపరమైన వాగ్దానము లేకుండా రుణము పొందుటకు అనుమతించడమైనది. ఇందుపై విజయవాడ నగరపాలక సంస్థ HUDCO వారితో ఒక ఒప్పందాన్ని చేసుకొని అందు షరతులకు లోబడి అప్పును తిరిగి చెల్లించవలసియున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక స్థితి గతులను దృష్టిలో ఉంచుకుని, JNNURM-BSUP పథకము క్రింద నిర్మాణ దశలో వున్న 4,512 గృహములను పూర్తి గావించుటకు ప్రభుత్వము వారు HUDCO నుండి రుణము పొందుటకు అనుమతించినందున రూ.100.00 కోట్లను హడ్కో నుండి వారి షరతులకు లోబడి రుణము పొందుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (G.O.Ms.No.221 MA & UD (UBS) Dept., Dt.29-08-2016ను ఇందుతో జతపర్చడమైనది) (Rc.E12-10196/2006)

96/445- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము** ఇటీవల కాలములో షుమారు రూ.7 కోట్ల వ్యయముతో 705 Seating Capacity, Latest LED Atlantas, Parcans Lighting, Bosh Electro Voice Sound System లతో ఆధునీకరించటమైనది.

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము నిర్వహణ కొరకు అమలుపరచు బైలాస్‌ను, నిబంధనలను తయారు చేసిన వాటిని పరిశీలించుటకున్నూ వసూలు చేయవలసిన టారిఫ్, యితర ఛార్జీలను ప్రతిపాదనలుగా నివేదిక సమర్పించు నిమిత్తము ఈ క్రింద తెలిపిన నగరపాలక సంస్థ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసినారు.

| | | |
|---|---|---|
| 1) అడిషనల్ కమీషనరు (జనరల్) | - | ఛైర్మన్ |
| 2) అడిషనల్ కమీషనరు (ప్రాజెక్ట్స్) | - | మెంబరు |
| 3) ఛీఫ్ ఇంజనీర్ | - | మెంబరు |
| 4) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II (WD) | - | మెంబరు |
| 5) ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ | - | మెంబరు |
| 6) ఛీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ | - | మెంబరు |
| 7) ఎస్టేట్ ఆఫీసర్ | - | మెంబరు & కన్వీనర్ |

పైన తెలియజేయబడిన సభ్యులు గల కమిటీ వారు సమర్పించిన నివేదిక ఆధారముగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము విద్యుత్ ఛార్జీలు మరియు నిర్వహణ వ్యయము గణనీయముగా పెరిగియున్నందున సదరు ప్రాంగణమును ఉన్నత ప్రమాణములతో నిర్వహించుటకు ఆదాయవనరులను సమకూర్చుకొనవలసిన ఆవశ్యకత ఉన్నదనియూ తెలియజేసినారు.

## Monthly Expenditure:

An amount of Rs.7 Crores incurred towards renovation of Thummalapalli Kshetrayya Kalakshetram –

Interest on expenditure @ 1% per month = Rs. 7,00,000.

Site Cost Rs.20 Crores and interest on site cost @ 0.50% per month = Rs.10,00,000.

Establishment expenditure per month = Rs. 7,00,000.

A) = Rs.24,00,000.

Maintenance of expenditure B) = Rs.24,00,000

A + B = Rs.48,00,000.

Tariff per day = Rs.48,00,000 / 30 days = Rs.1,60,000

విజయవాడ నగరములోని ప్రధానమైన ఫంక్షన్ హాలు మరియు ఆడిటోరియం రేట్లను మరియు హైదరాబాద్ రవీంద్రభారతీలోని రేటులను పరిగణనలోనికి తీసుకొని, కూలంకషంగా పరిశీలించి ప్రజలకు అందుబాటులో వుంచుటకు ఈ క్రింద తెలిపిన విధముగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము టారిఫ్‌లను ఒక్క రోజు క్రింద ఆడిటోరియంను కేటాయించుటకు ప్రతిపాదించడమైనది.

| వ. నెం. | కార్యక్రమము యొక్క కేటగిరి | ఒక రోజుకు ప్రతిపాదిత టారిఫ్ రూ. | రిమార్కులు |
|---|---|---|---|
| 1 | సాంస్కృతిక కార్యక్రమాలు (గ్రీన్ రూమ్స్‌తో పాటు) ఒకరోజు | 50,000 | |
| 2 | ప్రభుత్వ సమావేశములు & కార్యక్రమములు | 70,000 | |
| 3 | వ్యాపారపరమైన కార్యక్రమాలు | 1,20,000 | |
| 4 | సెక్యూరిటీ డిపాజిట్ (Advance Payment) | 40,000 | కార్యక్రమము పూర్తి అయినప్పుడు తిరిగి చెల్లించబడును. |
| 5 | శానిటేషన్ ఛార్జీలు | 5,000 | అన్ని కార్యక్రమములకు వసూలు చేయబడును. |
| 6 | కళాక్షేత్రము నందు ఏదైన తినుబండారములు గాని, కూల్ డ్రింక్స్ గాని సప్లై చేసిన యెడల ప్రత్యేక శానిటేషన్ ఛార్జీలు వసూలు చేయుట జరుగును. | 10,000 | తినుబండారముల వివరములను ఆఫీసుకు ముందుగా తెలియజేసి అనుమతి పొందవలెను. |

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము మెయింటెనెన్స్ మరియు శానిటేషన్ నిర్వహించుటకు టెండర్లు ద్వారా నిర్వహణ అనుభవము గల సంస్థలు / ఏజెన్సీలను ఆహ్వానించిన యెడల, ఎవ్వరైతే తక్కువ మొత్తము కోట్ చేసి ముందుకు వచ్చిన వారికి లీజు మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరటమైనది.

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము బైలాస్‌ను (Annexure-I) అనుసరించి, నిబంధనలను (Annexure-II) అమలుపరుస్తూ, వివిధ కార్యక్రమములకు కేటాయింపు చేసి టారిఫ్‌లను, ఛార్జీలను వసూలు చేయుటకు కౌన్సిల్ వారి పరిశీలనార్ధము మరియు నిర్ణయము కొరకు ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(Rc.N4-152541/2014)

97/446- 14వ ఆర్ధిక ప్రణాళిక 2015-16 ఫేజ్-2 నందు గద్దె వెంకట్రామయ్యనగర్‌లో 1000 కె.ఎల్. కెపాసిటీతో రిజర్వాయర్ నిర్మాణము చేపట్టుటకు రూ.290.00 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు 5946/16బి4, ది.27-6-2016 నందు అనుమతి ఇచ్చియున్నారు.

సదరు నిర్మాణమునకు గద్దె వెంకట్రామయ్య నగర్ నందు గల స్థలము నందు నిర్మాణము చేపట్టుటకు చర్యలు తీసుకొనబడినవి. కానీ, సదరు స్థలముపై కొన్ని అభ్యంతరాల వలన నిర్మాణము చేపట్టలేదు. గద్దె వెంకట్రామయ్యనగర్ నందు ఎటువంటి ఖాళీ స్థలము లేనందున 53వ డివిజన్ కార్పోరేటర్ మరియు డిప్యూటీ మేయరు శ్రీ గోగుల రమణారావు గారు సింగ్‌నగర్ బ్లాక్ నెం.30 ఎదురుగా ఉన్న G+3 హౌసింగ్ లోని మునిసిపల్ స్థలము నందు నిర్మాణము చేపట్టవలసినదిగా కోరియున్నారు.

కావున సదరు స్థల మార్పునకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది. కావున పని పేరు ఈ క్రింది విధంగా మార్పు కొరకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

| పాత పేరు | క్రొత్త పేరు |
|---|---|
| 53వ డివిజన్ గద్దె వెంకట్రామయ్య నగర్‌లో 1000 కె.ఎల్. కెపాసిటీతో రిజర్వాయర్ నిర్మాణము. | 53వ డివిజన్ సింగ్‌నగర్ బ్లాక్ నెం.30 ఎదురుగా ఉన్న G+3 హౌసింగ్ లోని మునిసిపల్ స్థలము నందు 1000 కె.ఎల్. కెపాసిటీతో రిజర్వాయర్ నిర్మాణము |

(Rc.E11-134578/2016)

98/447- విజయవాడ నగరపాలక సంస్థ యందు 17 సూపరింటెండెంటు పోస్టులు శ్యాంక్షన్ కాబడి యున్నవి. 2016-17వ సంవత్సరమునకు ఖాళీ అయిన సూపరింటెండెంటు పోస్టులను భర్తీచేయుటకు గాను ఫీడరు క్యాటగిరి అయిన సీనియర్ అసిస్టెంటు క్యాడరు నుండి ప్యానలును తయారు చేయవలసియున్నది.

ది.07-05-2015న గల కౌన్సిలు తీర్మానము నెం.97 నందు సీనియర్ అసిస్టెంటు కేడరు నందు సీనియర్‌గా వున్నవారిని సూపరింటెండెంటుగా నియమించుటకు ఈ క్రింది ప్యానల్‌ను ఆమోదించి యున్నారు.

| వరుస నెం. | పేరు సర్వశ్రీ | పుట్టిన తేది | సీనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | యం. విజయలక్ష్మి | 12-10-1962 | 25-8-2003 | OC | B.A., | |
| 2 | కె.వి. రమణ | 1-1-1962 | 25-7-2007 | OC | B.Com. | |
| 3 | ఎస్.జె.ఎల్. నరసింహారావు | 29-5-1959 | 25-7-2007 | OC | M.A., | |
| 4 | కె. లక్ష్మణరావు | 15.6.1957 | 25.7.2007 AN | SC Mala | B.A. | |
| 5 | డి.పద్మావతి | 15.5.1961 | 26.7.2007 FN | BC Gowvara | B.Com. | |
| 6 | బి.శ్రీమన్నారాయణ | 12.3.1959 | 25.7.2007 AN | BC-B Kummari | B.Com. | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| 7 | జి.వి. సూర్యనారాయణ | 15.2.1964 | 25.7.2007 AN | BC(D) Yadava | B.Com. | |
| 8 | సి.హెచ్.వి.డి. నాగేశ్వరరావు | 7.1.1959 | 24.09.2008 | BC-D Mutarasu | B.Com. | |
| 9 | యం.డి.జిక్రియా | 16.2.1961 | 12.2.2009 AN | OC Muslim | SSC, type E & T (H) | |
| 10 | యం.నిర్మల జ్యోతి | 10.6.1964 | 11.5.2009 | OC Kamma | Intermediate Type Higher & Lower (E, T & H) | |
| 11 | పి.వి.యస్. రాఘవేంద్ర రావు | 20.8.1959 | 12.2.2009 AN | OC Velama | B.Com. type E & T (H) | |
| 12 | బి.రోజ్ | 13.7.1961 | 12.2.2009 | SC | SSC Type Higher & Lower (Both) Shorthand | |
| 13 | జి.యం.ప్రశాంతి | 6.5.1963 | 25.2.2009 | BC-(C) Christian | Intermediate Type Higher & Lower (Both) | |
| 14 | ఎ.యు.బి.శర్మ | 14.8.1967 | 25.2.2009 | OC Brahmin | M.A. | |
| 15 | జి.యస్.యస్. సుశాన్ | 7.4.1962 | 25.09.2009 | BC-C Christian | B.A. | |
| 16 | డి.యస్.యస్. శ్రీనివాస్ | 22.8.1967 | 20.05.2010 | OC Brahmin | M.A | |

సదరు ప్యానల్ ననుసరించి శ్రీ యం. విజయలక్ష్మి, శ్రీ కె.వి. రమణ, శ్రీ యస్.జె. యల్.నరసింహారావు, శ్రీ కె.లక్ష్మణరావు, శ్రీమతి డి.పద్మావతి మరియు శ్రీ బి. శ్రీమన్నారాయణ వార్లకు సూపరింటెండెంటులుగా పదోన్నతి ఇచ్చుట జరిగినది.

ప్రభుత్వము వారు రిటైరుమెంటు యొక్క వయసును 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరములకు పెంచినందున ది.01-09-2015 నుండి ఈ క్రింది సిబ్బంది తిరిగి సర్వీసులోనికి వచ్చియున్నారు.

శ్రీ జె.నాగేంద్ర రావు, సూపరింటెండెంట్
శ్రీ బి.సాంబశివరావు, సూపరింటెండెంట్
శ్రీ కె.పి.కె.సంధ్య, సూపరింటెండెంట్
శ్రీ కె.లక్ష్మణరావు, సీనియర్ అసిస్టెంటు

అందుపై, సూపరింటెండెంటులుగా పనిచేయుచున్న
శ్రీ యస్.జె.యల్.నరసింహారావు,
శ్రీ కె.లక్ష్మణరావు,
శ్రీమతి డి.పద్మావతి మరియు
శ్రీ బి.శ్రీమన్నారాయణ

సీనియర్ అసిస్టెంటులుగా రివర్షన్ ఇచ్చుట జరిగినది. పై ప్యానలు యొక్క కాలవ్యవధి ది.31-12-2015 నాటికి ముగిసియున్నది.

ప్రమోషన్లు, రిటైరుమెంట్లు మరియు గ్రేడు - 2 కమీషనరుగా డిప్యూటేషన్నుపై వెళ్లినందున ఈ క్రింది ఖాళీలు ఏర్పడినవి.

a) శ్రీ బి.శ్రీనివాసరావు, సూపరింటెండెంటు గారు తిరువూరు కమీషనరుగా డిప్యూటేషన్నుపై వెళ్లినందున. ఏర్పడిన ఖాళీ - 1

b) శ్రీమతి ఎ. నాగకుమారి, శ్రీమతి ఐ. విజయలక్ష్మి మరియు శ్రీ బి.సాంబశివరావు, సూపరింటెండెంట్లకు మేనేజరు, రెవిన్యూ ఆఫీసరు మరియు అకౌంటెంట్లుగా పదోన్నతలు పొందినందున ఏర్పడిన ఖాళీలు - 3

c) శ్రీ కె.పి.కె.సంధ్య, సూపరింటెండెంటు వారు ది.30-09-2016వ తేదీ నుండి స్వచ్ఛంద పదవీ విరమణ పొందినందున ఏర్పడిన ఖాళీ -1

సదరు పై తెలిపిన ఐదు ఖాళీలకు గాను, ఉద్యోగుల వయో పరిమితి 58 నుండి 60 సంవత్సరములకు పెంచినందున 2014-15 సంవత్సరము ప్యానల్ నుండి గతములో సూపరింటెండెంటులుగా పనిచేసి రివర్షన్పై సీనియరు అసిస్టెంటులుగా పనిచేయుచున్న ఈ క్రింది తెలిపిన సీనియరు అసిస్టెంటులతో 4 ఖాళీలను భర్తీచేయనగును.

a) శ్రీ యస్.జె.యల్. నరసింహారావు, ఆర్.ఐ.-2, సర్కిల్ - 1
b) శ్రీ కె.లక్ష్మణరావు, యన్.5, ఎస్టేటు సెక్షను
c) శ్రీమతి డి.పద్మావతి, యఫ్.3 హెల్తు సెక్షను
d) శ్రీ బి.శ్రీమన్నారాయణ, యన్.3, ఎస్టేటు సెక్షను

శ్రీ కె.పి.కె.సంధ్య, సూపరింటెండెంటు వారు ది.30-09-2016న స్వచ్ఛంధ పదవీ విరమణ చేయుట కారణముగా ఏర్పడిన ఖాళీను మరియు ఈ దిగువ తెలిపిన సిబ్బంది పదవీ విరమణ సంధర్బముగా భవిష్యత్తులో ఏర్పడే 4 ఖాళీలను మరియు గ్రేడు-2 కమీషనరు పోస్టుల భర్తీ కొరకు 3 సూపరింటెండెంట్ల జాబితాను గవర్నమెంటు వారికి పంపినందున భవిష్యత్తులో ఏర్పడు ఖాళీలు-3 తో కలిపి మొత్తము 8 ఖాళీలు ఏర్పడుచున్నవి.

1) శ్రీ జె.నాగేంద్రరావు, సూపరింటెండెంటు 01-01-2017
2) శ్రీ బి.సాంబశివరావు, సూపరింటెండెంటు 31-05-2017
3) శ్రీ కె.లక్ష్మణరావు, సీనియరు అసిస్టెంటు 30-06-2017
4) శ్రీ టి.శ్రీనివాసరావు, అసిస్టెంటు కమీషనరు 31-12-2017

ఎ.పి.సబార్డినేట్ సర్వీసు రూల్సు, 1996 నందలి రూలు-6(e) ననుసరించి పోస్టులు భర్తీచేయునప్పుడు ప్రస్తుతము ఉన్న ఖాళీలు, రాబోవు ఖాళీలు మరియు దీర్ఘకాలిక సెలవులో ఖాళీలను పరిగణనలోనికి తీసుకొని వాటికి 10% అదనముగా భవిష్యత్తులో ఏర్పడబోవు ఖాళీలను కూడా పరిగణనలోనికి తీసుకొనవలసియున్నది.

ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.366, యం.ఏ.అండ్ యు.డి. డిపార్టుమెంటు, తేది.17-04-1982 ప్రకారము సూపరింటెండెంటు మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు కౌన్సిలు వారికి అధికారము కలదు.

కావున సీనియారిటీ ప్రకారము ఈ దిగువ తెలిపిన 10 మంది సీనియర్ అసిస్టెంట్లుతో 2016-2017 ప్యానల్ సంవత్సరమునకు ప్యానల్‌ను తయారు చేయడమైనది.

| వరుస నెం. | పేరు సర్వశ్రీ | పుట్టిన తేదీ | సీనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | జి.వి. సూర్యనారాయణ | 15.2.1964 | 25.7.2007 AN | BC(D) Yadava | B.Com. | |
| 2 | సి.హెచ్.వి.డి. నాగేశ్వరరావు | 7.1.1959 | 24.09.2008 | BC-D Mutarasu | B.Com. | |
| 3 | యం.డి.జిక్రియా | 16.2.1961 | 12.2.2009 AN | OC Muslim | Passed SSC type E & T (H) passed | |
| 4 | యం.నిర్మల జ్యోతి | 10.6.1964 | 11.5.2009 | OC Kamma | Intermediate Type Higher & Lower (E, T & H) | |
| 5 | పి.వి.యస్. రాఘువేంద్రరావు | 20.8.1959 | 12.2.2009 AN | OC Velama | Passed B.Com. Type E & T (H) passed | |
| 6 | బి.రోజ్ | 13.7.1961 | 12.2.2009 | SC | Passed SSC Type Higher & Lower (Both) Shorthand | |
| 7 | జి.యం.ప్రశాంతి | 6.5.1963 | 25.2.2009 | BC-(C) Christian | Passed Intermediate Type Higher & Lower (Both) | |
| 8 | ఎ.యు.బి.శర్మ | 14.8.1967 | 25.2.2009 | OC Brahmin | M.A. | |
| 9 | జి.యస్.యస్. సుశాన్ | 7.4.1962 | 25.09.2009 | BC-C Christian | B.A. | |
| 10 | డి.యస్.యస్. శ్రీనివాస్ | 22.8.1967 | 20.05.2010 | OC Brahmin | M.A | |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన 17 సూపరింటెండెంట్ల పోస్టులకుగాను 3 పోస్టులకు SC సామాజిక వర్గ అభ్యర్థులు మరియు 1 పోస్టునకు ST సామాజిక వర్గ అభ్యర్థి ఉండవలసియున్నదని, ప్రస్తుతము SC అభ్యర్థులు ఇద్దరు ST అభ్యర్థి ఒకరు ఉన్నందున SC క్యాటగిరి నందు మరియొక పోస్టు భర్తీ చేయవలసియున్నది. కానీ ప్రస్తుత ప్యానల్ నందు శ్రీ కె.లక్ష్మణరావు, SC అభ్యర్థి అయినందున వారికి ప్రమోషను ఇచ్చిన వెంటనే SC అడక్వసీ సంపూర్ణమగును. ప్రస్తుతము 41వ రోష్టరు పాయింటు నుండి ఖాళీలు భర్తీ జరగవలసియున్నది.

కావున, పై పేర్కొనిన 10 మందితో కూడిన జాబితాలోని సీనియర్ అసిస్టెంట్ల జనరల్ ప్యానల్ ఆమోదము కొరకు మరియు సదరు ఖాళీలను భర్తీ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.C1-38970/1993 E No.15516)

99/448- స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు వివిధ పురపాలక సంఘాలు/ నగరపాలక సంస్థల యందు మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్‌ను అమలుపరచుటకు అనగా ఇంటింటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించుటకుగాను విధి విధానాలను నిర్దేశిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.279 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు డెవలప్‌మెంట్, తేది: 31-12-2015న జారీ చేసియున్నారు. ఈ ఉత్తర్వుల యందు ప్రధానముగా 4 అంశములను పొందుపరచినారు.

వాటి వివరములు ఈ క్రింద కనపరచడమైనది.

1) మైక్రో ప్లానింగ్ వర్క్ రేషనలైజేషన్ అండ్ ఔట్ సోర్సింగ్ ఆఫ్ వర్క్ ప్యాకేజీ.

2) కమర్షియల్ అండ్ బల్క్ వేస్ట్ కలెక్షన్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ (షాప్ టు షాప్).

3) మెకానికల్ రోడ్లు స్వీపింగ్.

4) రెసిడెన్షియల్ మైక్రో ప్యాకెట్ మేనేజ్‌మెంట్ మాన్యువల్ స్వీపింగ్ ఆఫ్ మెయిన్ రోడ్స్ లిట్టేర్ ప్యాకింగ్ అండ్ డ్రైన్ క్లీనింగ్ (డోర్ టు డోర్ / గేట్ టు గేట్ సెగ్రిగేటెడ్ వేస్ట్ కలెక్షన్).

ప్రభుత్వం వారు జారీ చేసిన ఉత్తర్వులు నెం.G.O.Ms.No.279 మేరకు మరియు సంచాలకులు పుర పరిపాలనా శాఖ, ఆంధ్రప్రదేశ్ వారి సర్క్యూలరు Roc.No.13709/2015/M3, Dt.19-7-2016 వారు పై ఉత్తర్వుల యందు గల 1వ అంశమును అన్ని పురపాలక సంఘాలు / నగరపాలక సంస్థల యందు పారిశుధ్యం మరియు ఇంటింటి నుండి చెత్తను సేకరించు పద్ధతిని అమలుపరచవలసినదిగా ఆదేశములు జారీ చేసియున్నారు. సదరు ఉత్తర్వుల మేరకు విజయవాడ నగరపాలక సంస్థలోని 3 సర్కిల్స్ నందలి 59 వార్డులను మూడు భాగములుగా విభజించడమైనది.

మొదటి సర్కిల్ నందలి 16 ఎలక్షన్ వార్డులలో మొదటి భాగము నందు 5 ఎలక్షన్ వార్డులకుగాను 75 మైక్రో ప్యాకెట్లుగా రెగ్యులర్ పారిశుధ్య పని వారిచే విధులు నిర్వహించుటకు నిర్ధారించడమైనది. రెండవ భాగము నందలి 11 ఎలక్షన్ వార్డులకుగాను 332 మైక్రో ప్యాకెట్లుగా విభజించి ఒక ప్యాకేజీగా ఏర్పాటు చేసిన ప్రాంతములో వర్క్ కాంట్రాక్టు పద్ధతిలో పనులు చేయించుటకు ఒక్కొక్క సంవత్సరమునకు మరియు మొత్తము మూడు సంవత్సరములకు అయ్యే అంచనాలను తయారు చేయడమైనది.

రెండవ సర్కిల్ నందలి 22 ఎలక్షన్ వార్డులలో మొదటి భాగము నందు 3 ఎలక్షన్ వార్డులకుగాను 73 మైక్రో ప్యాకెట్లుగా రెగ్యులర్ పారిశుధ్య పని వారిచే విధులు నిర్వహించుటకు నిర్ధారించడమైనది. రెండవ భాగము నందలి 19 ఎలక్షన్ వార్డులకుగాను 342 మైక్రో ప్యాకెట్లుగా విభజించి ఒక ప్యాకేజీగా ఏర్పాటు చేసిన ప్రాంతములో వర్క్ కాంట్రాక్టు పద్ధతిలో పనులు చేయించుటకు ఒక్కొక్క సంవత్సరమునకు మరియు మొత్తము మూడు సంవత్సరములకు అయ్యే అంచనాలను తయారు చేయడమైనది.

మూడవ సర్కిల్ నందలి 21 ఎలక్షన్ వార్డులలో మొదటి భాగము నందు 4 ఎలక్షన్ వార్డులకుగాను 60 మైక్రో ప్యాకెట్లుగా రెగ్యులర్ పారిశుధ్య పనివారిచే విధులు నిర్వహించుటకు నిర్ధారించడమైనది. రెండవ భాగము నందలి 17 ఎలక్షన్ వార్డులకుగాను 322 మైక్రో ప్యాకెట్లుగా విభజించి ఒక ప్యాకేజీగా ఏర్పాటు చేసిన ప్రాంతములో వర్క్ కాంట్రాక్టు పద్ధతిలో పనులు చేయించుటకు ఒక్కొక్క సంవత్సరమునకు మరియు మొత్తము మూడు సంవత్సరములకు అయ్యే అంచనాలను తయారు చేయడమైనది.

కావున, ప్రభుత్వం వారు జారీ చేసిన సదరు ఉత్తర్వుల మేరకు మరియు విజయవాడ నగరపాలక సంస్థ నందు మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ అమలుపరచుటకు మరియు ఇంటింటి నుండి చెత్తను సేకరించి తరలించు పద్ధతిని (1) రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ ప్యాకేజి 1 క్రింద 25, 26, 27, 28, 29, 32, 33, 34, 35, 37, 38 జక్కంపూడి JnNURM కాలనీ మొత్తము 11 వార్డులు, (2) రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్

ప్యాకేజి 2 క్రింద 19, 20, 21, 41, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 54, 55, 56, 57, 58, 59 మొత్తము 19 వార్డులు మరియు (3) రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ ప్యాకేజి 3 క్రింద 2, 3, 4, 5, 6, 8, 9, 10, 11, 13, 16, 17, 18, 19, 22, 23, 24 మొత్తము 17 వార్డుల యందు అమలుపరచుటకు అయ్యే వ్యయం యొక్క అంచనాలను ఈ క్రింద తెలుపడమైనది.

| వరుస నెం. | వివరములు | రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ ప్యాకేజి 1 | రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ ప్యాకేజి 2 | రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ ప్యాకేజి 3 | మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ వార్డుల సంఖ్య | 11 | 19 | 17 | 47 |
| 2 | రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ మొత్తము మైక్రో ప్యాకెట్ల సంఖ్య | 332 | 342 | 322 | 996 |
| 3 | మొత్తము నివాస సముదాయములు మరియు చిల్లర వ్యాపార సముదాయములు | 1,01,534 | 1,14,719 | 1,20,401 | 3,35,654 |
| 4 | మొదటి సంవత్సరమునకు అంచనా కోట్లలో | 19.66 CR | 20.30 CR | 19.07 CR | 59.03 CR |
| 5 | రెండవ సంవత్సరమునకు అంచనా కోట్లలో | 18.96 CR | 19.62 CR | 18.45 CR | 57.03 CR |
| 6 | మూడవ సంవత్సరమునకు అంచనా కోట్లలో | 18.96 CR | 19.62 CR | 18.45 CR | 57.03 CR |
| 7 | మొత్తము 3 సంవత్సరములకు అగు విలువ (తోపుడు బండ్లు, ట్రాక్టర్లు, మాన్యువల్ లేబర్ వేతనమును, కన్సర్వెన్సీ ఆర్టికల్స్, భద్రత పరికరములు మరియు ఇతర సర్వీసు ఛార్జీలు) | 58.00 CR | 60.00 CR | 56.25 CR | 174.25 CR |

పైన పేర్కొన్న ఎస్టిమేట్ల ననుసరించి క్వాలిటీ మరియు కాస్ట్ బేస్డ్ పద్ధతి ననుసరించి ఇ-టెండరింగ్ ద్వారా టెండర్లను పిలువబడును.

టెక్నికల్ అర్హతలు మరియు అనుభవమే కాక కాంపిటేటివ్ రేటును కోట్ చేసిన టెండరుదారులకు మాత్రమే కాంట్రాక్టులను ఇవ్వబడును.

ఫైనాన్షియల్ ఎంపిక అనునది టెండరుదారులు మొత్తము సర్వీసునకుగాను కోట్ చేసిన మొత్తము అమౌంట్ (అనగా lumpsum అమౌంట్) ఆధారముగా ఎంపిక చేసి, ఎంపికైన కాంట్రాక్టరునకు నెలవారీగా బిల్లును చెల్లించబడును.

G.O.Ms.No.279, Dt.31-12-2015లోని గైడ్ లైన్స్ ననుసరించి కాంట్రాక్టర్ల పని విధానము మరియు వారి సేవల యొక్క నాణ్యతను, రాష్ట్ర వ్యాప్త కామన్ మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ (M&E) పద్ధతి ననుసరించి పరిశీలించబడును. కాంట్రాక్టర్ యొక్క సేవలను రోజువారీగా పరిశీలించిన తదుపరి, సేవా వైఫల్యముల ఆధారముగా పెనాల్టీని మినహాయించి, ఆ తదుపరి మొత్తమును మాత్రమే నెలవారీగా బిల్లు చెల్లించబడును.

కావున ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తదుపరి చర్యలు తీసుకొనుటకు ఆమోదమును మరియు అందులకు అయ్యే వ్యయమును నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు పరిపాలనా మంజూరు అనుమతులను శ్రీయుత డైరక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి యొక్క అనుమతి పొందవలసి ఉన్నందున సదరు అంశమును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.F2-101478/2016)

100/449- శ్రీమతి ఎమ్.రాధమ్మ, ఎస్.జి.టి గారు MPUP School, Obulapuram, Reddygudem, Krishna District మరియు శ్రీ ఆర్.నాగేశ్వరరావు, ఎస్.జి.టి SPSMC High School, LBS Nagar, Vijayawada లు స్పౌస్ కేసు మరియు మ్యూచ్వల్ ట్రాన్స్‌ఫర్ అగుటకుగాను నిరభ్యంతర సర్టిఫికేట్ కోరియున్నారు.

మరియు Lr.Rc.No.1405/Estt.III/2016, dt.6-8-2016 కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు పై అర్జీదారుల బదిలీపై అభ్యంతరము లేదని NOC అడిగియున్నారు మరియు ప్రభుత్వపు ఉత్తర్వుల నెం.G.O.Ms.No.823, dt.31-10-2007 ప్రకారం స్పౌస్ కేసును పరిగణనలోనికి తీసుకొనవచ్చును.

కనుక, సదరు విషయమై అర్జీదారునకు నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయమై వ్రాయబడిన ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(Rc.K2-102931/2016)

101/450- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జి.ఓ. ఎమ్.ఎస్. నెం.49 ఐ & సి.ఎ.డి. (సి.డబ్ల్యు : రిఫామ్స్) డిపార్టుమెంట్, తేది: 2-3-2009 ద్వారా ఏర్పాటు చేయబడిన చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు తేది: 23-7-2016న సమావేశమై 2016-17 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజనీరింగు డిపార్టుమెంట్లకు వర్తించు విధముగా నిర్ణయించినారు. చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు ప్రొసీడింగ్స్ నెం.ENC / IW / P&M / EE-1/DEE-2/AEE/SOR 2016-17/Vol.2, Dt.26-7-2016 నందు 2016-17 సంవత్సరమునకు సంబంధించిన రేట్లను వెబ్‌సైట్ ద్వారా విడుదల చేసినారు. బిల్డింగ్స్‌కు సంబంధించిన రేట్లను (Part-III) విడుదల చేయవలసియున్నది.

కావున, చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు 2016-17 సంవత్సరమునకు ప్రొసీడింగ్స్ నెం.ENC/IW/P&M/EE-1/DEE-2/AEE/SOR2016-17/Vol.2, Dt.26-7-2016 ద్వారా నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అంచనాలతో అమలుపరచుటకు మరియు బిల్డింగ్స్ రేట్లు విడుదల చేసిన తదుపరి వాటిని కూడా అమలు చేయుటకు కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.CE-150557/2015)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Suppl. Agenda (U/s.88K) – November, 2016**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (క) ననుసరించి స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ గండూరి మహేష్ , శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి, శ్రీమతి దోమకొండ జ్యోతి, శ్రీమతి పైడి తులసి, శ్రీ యం.డి. నజీర్ హుస్సేన్ గార్లు మరియు శ్రీ బోండా ఉమామహేశ్వర రావు, యం.యల్.ఏ., విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గము వారిచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనలు**

102/451- మాకినేని బసవపున్నయ్య స్టేడియం నందు వాకింగ్ ట్రాక్ పూర్తిగా పాడవడం, జిమ్‌లో ఏ విధమైన పరికరాలు లేకపోవడం, బిల్డింగ్ కూడా పడిపోయే స్టేజ్‌లో వుండటం వలన వాకింగ్ ట్రాక్‌ని, బిల్డింగ్‌ని మరియు జిమ్ పరికరాలని ఏర్పాటు చేయడానికి కావలసినటువంటి అంచనాలను వెంటనే వేసే విధంగా వాటిని పున:నిర్మించే విధంగా చేయాలని ప్రతిపాదించుచున్నాము.

103/452- సెంట్రల్ నియోజక వర్గంలో అజిత్ సింగ్ నగర్ 54వ డివిజన్‌లో గల డాబా కొట్టు సెంటర్‌ను డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ సెంటర్‌గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

సెక్రటరీ i/c.,<br>
విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Suppl. Agenda (U/s.88K) – November, 2016**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

104/453- విజయవాడ నగరము రాష్ట్ర రాజధాని అయిన పిమ్మట నగరములో జనాభా అధికముగా పెరిగి మరియు వాహనముల రద్దీ పెరిగి పలు జంక్షన్లలో మరియు ప్రస్తుతమున్న వంతెనల వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల వలన నగర పౌరులు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున, సదరు ఇబ్బందులను అధిగమించుటకు నగర నడిబొడ్డున వున్న రైవస్ కాలువ, ఏలూరు కాలువ, బుడమేరు కాలువ మరియు రైల్వే లైనులపై ఈ క్రింది వంతెనల నిర్మాణమునకు అంచనాలు తయారు చేయడమైనది.

| వరుస నెం. | వంతెన కట్టబడు ప్రదేశము | అంచనా విలువ రూ. కోట్లలో |
|---|---|---|
| 1 | రైవస్ కెనాల్ మీదుగా ఐలాపురం హోటల్ వద్ద | 9.00 |
| 2 | రైవస్ కెనాల్ మీదుగా అన్నపూర్ణా దేవి రోడ్డు వద్ద | 9.00 |
| 3 | రైవస్ కెనాల్ మీదుగా దుర్గాపురం వద్ద ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ప్రక్కన | 9.00 |
| 4 | రైవస్ కెనాల్ మీదుగా అల్లూరి సీతారామరాజు వంతెన ప్రక్కన | 9.00 |
| 5 | ఇందిరా నాయక్ నగర్‌లోని బుడమేరు పైన అయ్యప్పస్వామి టెంపుల్ వద్ద | 12.00 |
| 6 | గవర్నమెంట్ ప్రెస్ వద్ద ఏలూరు కెనాల్‌పైన | 20.00 |
| 7 | రెండు వంతెనలు: రైవస్ కెనాల్‌పైన పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద | 20.00 |
| 8 | రెండు వంతెనలు - ఏలూరు కెనాల్‌పైన తుమ్మలపల్లి కళాక్షేత్రము వద్ద | 20.00 |
| 9 | 1వ డివిజన్‌లోని బుడమేరు పైన ఇన్నర్ రింగ్ రోడ్డు ఫ్లై ఓవర్ వద్ద | 12.00 |
| 10 | బందర్ కెనాల్ పైన వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు ఎదురుగా రెండు లైన్ల బ్రిడ్జి | 9.00 |
| 11 | అమెరికన్ హాస్పిటల్ వద్ద బందర్ కెనాల్ పైన రెండు లైన్ల బ్రిడ్జి | 9.00 |
| 12 | ఏలూరు కెనాల్‌పైన ముత్యాలంపాడు నందు | 9.00 |
| 13 | రామకృష్ణాపురంలోని RUB ప్రక్కనే రెండవ RUB నిర్మాణము. | 7.00 |
| 14 | వాంబే కాలనీ విజయవాడ - హౌరా రైల్వే లైను క్రిందగా రెండవ RUB నిర్మాణము. | 10.00 |
| 15 | అయోధ్య నగర్ నందు రైల్వే ట్రాక్ క్రిందుగా RUB నిర్మాణము. | 7.00 |
| 16 | వాంబే కాలనీ విజయవాడ - హౌరా రైల్వే లైను మీదుగా ROB నిర్మాణము. | 55.00 |
| 17 | గుణదల రైల్వే స్టేషన్ వద్ద ROB నిర్మాణము. | 45.00 |
| 18 | మధురా నగర్ రైల్వే లైను క్రిందుగా RUB నిర్మాణము. | 20.00 |
| | **మొత్తము :** | **రూ.291.00 కోట్లు** |

పై తెలిపిన వంతెనలు నిర్మించుటకు ఆమోదం కోరుచూ, నిధులు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి లేదా రాష్ట్ర ప్రభుత్వము లేక ఇతర ప్రత్యేక నిధులతో పై వంతెనల నిర్మాణము చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.(ఆర్.సి.నెం.E11-155366/2016)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.25-11-2016 శుక్రవారం ఉదయము గం.10.30ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీ చెన్నుపాటి గాంధి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
17. శ్రీమతి వీరమాచినేని లలిత
18. శ్రీమతి కోసూరు శైలజ
19. శ్రీ పల్లెం రవికుమార్
20. శ్రీ గౌరిపర్తి వెంకట నరసింహారావు
21. శ్రీ చందన సురేష్
22. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
23. శ్రీ గుండారపు హరిబాబు
24. శ్రీ షేక్ హబీబుల్లా
25. శ్రీ యేదుపాటి రామయ్య
26. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
27. శ్రీమతి గుర్రం కనకదుర్గ
28. శ్రీమతి నాగోతి నాగమణి
29. శ్రీమతి కొరికాని అనురాధ
30. శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి
31. శ్రీమతి సుకాశి సరిత
32. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
33. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
34. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
35. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
36. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
37. శ్రీమతి పైడిమాల సుభాషిణి
38. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
39. శ్రీమతి కొండపల్లి అనసూయ
40. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
41. శ్రీ ఆత్కూరి రవికుమార్
42. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
43. శ్రీ గండూరి మహేష్
44. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
45. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
46. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
47. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
48. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
49. శ్రీమతి పిరియా జగదాంబ
50. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
51. శ్రీ నందెపు జగదీష్
52. శ్రీమతి పైడి తులసి
53. శ్రీమతి అవుతు శ్రీశైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
2. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
3. శ్రీ కోలపల్లి గణేష్
4. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

ఎక్స్-అఫిషియో సభ్యులు :

1. శ్రీ బోండా ఉమామహేశ్వర రావు, ఎమ్.ఎల్.ఏ.,
2. శ్రీ బుద్దా వెంకటేశ్వర రావు, ఎమ్.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారు మరియు
శ్రీ బుల్లా విజయకుమార్, 50వ వార్డు మెంబర్ గార్లు సెలవు పెట్టినారు.

## సంతాప తీర్మానములు:

1) ది.15-10-2016న కాంగ్రెసు మాజీ కార్పోరేటరు మరియు ఫ్లోరులీడరు శ్రీ తాడికొండ మల్లిఖార్జునరావు గారు మరణించినారు. వీరు గౌరవ మేయరు జంధ్యాల శంకర్ గారు మేయరుగా ఉన్న సమయములో 1987 నుండి 1992 వరకు ఫ్లోరు లీడరుగా శ్రీ తాడికొండ మల్లిఖార్జునరావు గారు పనిచేసియున్నారు. వీరి అకాల మరణానికి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని విజయవాడ నగరపాలక సంస్థ తెలియచేస్తుంది.

2) ది.21-11-2016న ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఇండోర్-పాట్నా ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ఘోర ప్రమాదములో ఆకస్మికముగా షుమారు 200 మంది పైగా మరణించినారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని విజయవాడ నగరపాలక సంస్థ తెలియచేస్తుంది.

3) ది.22-11-2016న శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణ గారు మరణించినారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో రాజోలు తాలూకా శంకరగుప్తం అను గ్రామములో 1930 జులై 6న జన్మించినారు. వీరు విజయవాడలోని సి.వి.ఆర్. స్కూలు నందు విద్య నభ్యసించినారు. వీరి అకాల మరణానికి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని విజయవాడ నగరపాలక సంస్థ తెలియచేస్తుంది.

***

| | |
|---|---|
| 1/350 | ధృవీకరించడమైనది. |
| 2/351 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/352 | వాయిదా వేయడమైనది. |
| 4/353 | ఆమోదించడమైనది. |
| 5/354 | ఆమోదించడమైనది<br>పై తీర్మానమునకు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోట్"ను యిచ్చినారు:<br>సర్వే నెం.35/2 (పార్టు) రామలింగేశ్వర నగర్ పటమటలోని 6069.36 చ.మీ. స్థలము CDP ప్రకారము పబ్లిక్ మరియు సెమీ-పబ్లిక్‌గా మార్క్ చేయబడినది. మరియు అక్కడ స్కూల్ కూడా నడుపబడుచున్నందున, శ్రీమతి కె.గిరిజ, W/o. కె. నాగేశ్వర రావు, M/s.సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సదరు స్థలము పబ్లిక్ మరియు సెమీ-పబ్లిక్ ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు మార్పిడి చేయవలెనని చేసుకున్న దరఖాస్తును ఆమోదించుటకు నిరసనగా తీర్మానము నెం.5/354ను వై.యస్.ఆర్. సి.పి. వి.యం.సి. కార్పోరేటర్ల తరపున అసమ్మతిని తెలియజేసినారు. |

| | |
|---|---|
| 6/355 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోట్"ను యిచ్చినారు:<br>R.S. No.91/1A భవానీపురం ప్రాంతములోని ఎ 3.50 సెంట్ల స్థలమును ఇండస్ట్రియల్ నుండి సెంట్రల్ కమర్షియల్‌గా మార్చవలసినదిగా శ్రీ యం. ఆత్మ వీరేశ్వర రావు, సుబ్రమణ్యేశ్వర టుబాకో ప్రైవేట్ లిమిటెడ్ వారు కోరియున్నారు. సదరు ZDP ప్రకారము ఇండస్ట్రియల్ వాడకపు జోన్‌గా నమోదు అయివున్నది. అయితే ఆ స్థలము N.H. కు దగ్గరగా మరియు చుట్టూ నివాస గృహ సముదాయముల మధ్య నున్నది. ట్రాఫిక్ యిబ్బంది ఎక్కువ. సరిపడా రోడ్డు వెడల్పు లేనందున, సదరు స్థలము ఇండస్ట్రియల్ నుండి సెంట్రల్ కమర్షియల్‌గా మార్చుమని చేసుకున్న దరఖాస్తు తీర్మానం నెం.6/355కు నిరసగా వై.యస్.ఆర్. సి.పి. వి.యం.సి. కార్పోరేటర్ల తరపున అసమ్మతిని తెలియజేసినారు. |
| 7/356 | ఆమోదించడమైనది. |
| 8/357 | వాయిదా వేయడమైనది. |
| 9/358 | ఆమోదించడమైనది. |
| 10/359 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 11/360 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 12/361 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 13/362 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 14/363 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 15/364<br>74/423 | సమగ్ర విచారణ చేసి కమీషనరు గారిని నివేదిక సమర్పించవలసినదిగా కోరడమైనది. |
| 16/365 | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రత్యేకంగా నిధులు తీసుకొనివచ్చి వంతెనల నిర్మాణం చేపట్టుటకు తీర్మానించటమైనది. |
| 17/366 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 18/367 | ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 19/368 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 20/369 | ఆమోదించడమైనది. |
| 21/370 | ఆమోదించడమైనది. |
| 22/371 | రూ.3 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ సత్వరమే పని ప్రారంభించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 23/372 | సంవత్సరమునకు రెండు సార్లు అవుట్‌ఫాల్ డ్రెయినులలో డీసిల్ట్ తీయుటకు మరియు మెయిన్‌టెనెన్స్ కొరకు ఐదుగురు శానిటరీ వర్కర్లను ప్రతిరోజు ఉదయము మరియు సాయంత్రము ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది. |
| 24/373 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 25/374 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 26/375 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 27/376, 83/432 | పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగు శాఖ వారు చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ రూ.461.05 కోట్ల నుండి ఈ పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 28/377 | ఖర్చు అంతయూ గవర్నమెంటు భరిస్తుంది కనుక దీనికి తీర్మానము అవసరము లేదు. |
| 29/378 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 30/379 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 31/380 | అర్హులైన వారికి త్వరగా కుట్టు మిషన్లు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకొనవలసిదిగా కోరడమైనది. |
| 32/381 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 33/382 | ఎ.డి.హెచ్. గారు మరియు ఇ.ఇ. గార్లు పరిశీలించి తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 34/383 | స్పోర్ట్సు కమిటీకి పంపుటకు తీర్మానించడమైనది. |
| 35/384 | స్పోర్ట్సు కమిటీకి పంపుటకు తీర్మానించడమైనది. |
| 36/385 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 37/386 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 38/387 | ఆమోదించడమైనది. |
| 39/388 మరియు 76/425 | కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 40/389 | యస్.సి. సబ్-ప్లాను నిధుల నుండి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 41/390 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 42/391 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 43/392 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 44/393 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 45/394 | డి.యం.హెచ్.ఓ. మరియు నగరపాలక సంస్థ సి.యం.ఓ.హెచ్. గారి పర్యవేక్షణలో జరిగే విధముగా తీర్మానించడమైనది. |
| 46/395 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 47/396 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 48/397 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 49/398 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 50/399 | సదరు అంశము ఎక్సైజ్ డిపార్టుమెంటు వారిని కోరవలసినదిగా తీర్మానించడమైనది. |
| 51/400 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 52/401 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 53/402 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 54/403 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 55/404 | కీ.శే.పుట్టగుంట సత్యనారాయణ మునిసిపల్ ఎంప్లాయీస్ కాలనీగా నామకరణము చేయుటకు ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 56/405 | స్పోర్ట్సు కమిటీకి పంపుటకు తీర్మానించడమైనది. |
| 57/406 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 58/407 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 59/408 | రాష్ట్ర ప్రభుత్వము ఎంపిక చేసిన అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తునందున తీర్మానము అవసరము లేదు. |
| 60/409 | సదరు అంశము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 61/410 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 62/411 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 63/412 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 64/413 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 65/414 | యస్.సి. సబ్-ప్లాను నిధుల నుండి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 66/415 | యస్.సి. సబ్-ప్లాను నిధుల నుండి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 67/416 | యస్.సి. సబ్-ప్లాను నిధుల నుండి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 68/417 | యస్.సి. సబ్-ప్లాను నిధుల నుండి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 69/418 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 70/419 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 71/420 | యస్.సి. సబ్-ప్లాను నిధుల నుండి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 72/421 | యస్.సి. సబ్-ప్లాను నిధుల నుండి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 73/422 | అధికారులు డెంగ్యూ జ్వరము కాదని నిర్ధారించినారు. కావున కేటాయించుటకు వీలుపడదని తీర్మానించడమైనది. |
| 75/424 | స్పోర్ట్సు కమిటీకి పంపుటకు తీర్మానించడమైనది. |
| 77/426 | కౌన్సిల్ వారి తీర్మానము నెం.13/249, తేది: 23-09-2016 అమలు సాధ్యము కానందున, ధృవీకరించరాదని ప్రతిపాదనలో తెలిపిన 2వ స్థలము 3,000 చ.గ.లు న్యాయ వివాదము లేకుండా ఉంటే కేటాయించుటకు తీర్మానించడమైనది. |
| 78/427 | సమస్యను పరిష్కరించుటకు ఇంజనీరింగు సెక్షను వారికి పంపవలసినదిగా తీర్మానించడమైనది. |
| 79/428 | ఉన్న బోర్లను వెంటనే రిపేర్లు చేపట్టవలసినదిగా మరియు సంబంధిత డిపార్టుమెంటు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 80/429 | రోడ్లు వేయు పనులు జరుగుచున్నందున, ప్యాచ్ వర్కులు వేయుటకు వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 81/430 | స్పోర్ట్సు కమిటీకి పంపుటకు తీర్మానించడమైనది. |
| 82/431 మరియు 86/435 | ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుటకు తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 84/433 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 85/434 | ఆమోదిస్తూ ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 87/436 | ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుటకు తీర్మానించడమైనది. |
| 88/437 | ఆమోదించడమైనది. |
| 89/438 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోట్"ను యిచ్చినారు:<br>విజయవాడ నగరంలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ప్రైవేటు స్కూల్స్‌లో సైతం ఎక్కడా నిర్వహించని పరిస్థితి, ఎందుకంటే యిది failure project. కావున, యిటువంటి Project ప్రస్తుతం వి.యం.సి. స్కూలు అయిన సి.వి.ఆర్. స్కూల్ ప్రాంగణంలో 9వ తరగతి గదులను డిజిటల్ క్లాస్ రూమ్స్‌గా మార్చుటకు మరియు ప్రస్తుత నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 30% నిధులు 4 సం.లపాటు కార్పోరేషన్ భరించుటకు నిరసనగా వై.యస్.ఆర్.సి.పి. వి.యం.సి. కార్పోరేటర్స్‌గా మా అసమ్మతిని తెలియజేయుచున్నాము. |
| 90/439 | తిరస్కరించడమైనది. |
| 91/440 | ఆమోదించడమైనది. |
| 92/441 | ఆమోదించడమైనది. |
| 93/442 | ఆమోదించడమైనది. |
| 94/443 | ఆమోదించడమైనది. |
| 95/444 | ఆమోదించడమైనది.<br>పై అంశము నందు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48 వార్డు మెంబర్ మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు మరియు శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ మరియు సి.పి.ఐ (యం.) ఫ్లోర్ లీడర్ గార్లు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 96/445 | వాయిదా వేయడమైనది. |
| 97/446 | ఆమోదించడమైనది. |
| 98/447 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 99/448 | ఆమోదించడమైనది.<br>పై అంశము నందు శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ మరియు సి.పి.ఐ (యం.) ఫ్లోర్ లీడర్ గారు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 100/449 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 101/450 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 102/451 | ఆమోదించడమైనది. |
| 103/452 | ఆమోదించడమైనది. |
| 104/453 | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రత్యేకంగా నిధులు తీసుకొనివచ్చి వంతెనల నిర్మాణం చేపట్టుటకు తీర్మానించటమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రము గం.5.15 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- ఎ.నాగకుమారి,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.